జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528


రంగారెడ్డి శుక్రవారం 7 నవంబర్ 2025 సంపుటి : 15 సంచిక : 263 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# అమరావతి చుట్టూ ఓఆర్ఆర్

- అమరావతికి మణిహారంగా నిలవనున్న ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సన్నాహాలు
- 11 మండలాల్లోని 40 గ్రామాల్లో భూసేకరణకు కసరత్తు ప్రారంభం
- ఈ భూ సేకరణ ప్రక్రియను పర్యవేక్షించే ప్రత్యేక అధికారిగా శ్రీవాత్సవ నియమితులైన సంగతి తెలిసిందే
- భూ సేకరణకు సంబంధించిన అంశాలపై ఫోకస్ చేశారు
- దాదాపు 12 ప్యాకేజీలుగా విభజించి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించాలన్నది ప్రణాళికగా తెలుస్తోంది



**రాజమండ్రి**

అమరావతి రాజధాని లో మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు సంబంధించి అడుగులు శరవేగంగా పడుతున్నాయి. అందుకు సంబంధించి కీలక అప్డేట్ ఒకటి వచ్చింది. అమరావతికి మణిహారంగా నిలవనున్న ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఎందుకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియలో కదలిక వచ్చింది. 11 మండలాల్లోని 40 గ్రామాల్లో భూసేకరణకు కసరత్తు ప్రారంభం అయింది. ఈ భూ సేకరణ ప్రక్రియను పర్యవేక్షించే ప్రత్యేక అధికారిగా శ్రీవాత్సవ నియమితులైన సంగతి తెలిసిందే. ఆయన ఇప్పుడు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. భూ సేకరణకు సంబంధించిన అంశాలపై ఫోకస్ చేశారు. దాదాపు 12 ప్యాకేజీలుగా విభజించి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించాలన్నది ప్రణాళికగా తెలుస్తోంది. మొత్తం ఐదు జిల్లాల్లో అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు కోసం భూ సేకరణ చేపట్టనున్నారు.హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు మాదిరిగా దీనిని నిర్మించనున్నారు. 11 మండలాలలోని 40 గ్రామాల్లో ఔటర్ రింగ్ రోడ్డు కోసం భూసేకరణ చేపట్టాల్సి ఉంది. దాదాపు 4792 ఎకరాలను సమీకరించనున్నారు. ప్రధానంగా దుగ్గిరాల, కొల్లిపర, తెనాలి, గుంటూరు తూర్పు, చేబ్రోలు, వట్టిచెరుకూరు, గుంటూరు పశ్చిమ, తాడికొండ, మేడికొండూరు, మంగళగిరి, పెదకాకాని మండలాల్లో భూ సేకరణ చేపట్టనున్నారు. ఇప్పటికే అన్ని మండలాల రెవెన్యూ అధికారులకు షెడ్యూల్ ఇచ్చారు. ఇప్పటికే రెవెన్యూ అధికారులు నేషనల్ హైవే అధికారులతో కలిసి ఏడు మండలాల్లో పర్యటన - మిగతా3లో

# ఉల్లి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు


కేవలం మార్కెట్ జోక్యం ద్వారా ఉల్లి కొనుగోలు ఒక్కటే రైతుల్ని ఆదుకోలేదని హెక్టార్ కి 50000 ప్రకటించారు

వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు భరోసా



**అమరావతి**

రాష్ట్రంలోని ఉల్లి రైతులు ఆధైర్యపడాల్సిన అవసరం లేదని, వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం పక్కా చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఉల్లి ధరలు పతనమైనప్పుడు రైతులు పడిన శ్రమ వృథా కాకుండా ప్రభుత్వం మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా ఉల్లిని కొనుగోలు చేసింది. రాష్ట్రంలోని ఉల్లి రైతులు ఏ విధంగానూ నష్టపోకుండా రక్షించాలనే భావనతో సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారని, ఒక క్వింటాకు ?1200 పెట్టి మార్కెటింగ్ శాఖ మరియు మార్క్‌ఫెడ్ ద్వారా కర్నూలు మార్కెట్‌లో సుమారు 18 కోట్ల విలువ గల ఉల్లిని ప్రభుత్వం సేకరించిందని, ఇప్పటికే 10 కోట్ల నగదును రైతుల ఖాతాలలో జమ చేసామని, మిగిలిన 8 కోట్లను అతి త్వరలోనే రైతులకు అందచేయనున్నట్లు మంత్రి తెలిపారు. కేవలం మార్కెట్ - మిగతా3లో




## ఒక తరం భవితను నాశనం చేశారు

- 15 ఏళ్ల ఆటవిక పాలనలో.. ఎన్ని ఎక్స్‌ప్రెస్‌వేలు నిర్మించారు?.. జీరో
- కోసి నదిపై ఎన్ని వంతెనలు నిర్మించారు?.. జీరో
- ఎన్ని పర్యాటక సర్క్యూట్‌లు అభివృద్ధి చేశారు?.. జీరో
- ఐఐటీ, ఐఐఎం కూడా జీరో'.. ఒక తరం భవిష్యత్తును ఆర్జేడీ నేతలు బుగ్గిపాలు చేశారు

# టెక్నాలజీ వాడితే ప్రమాదాలు అరికట్టవచ్చు

- వరుస ప్రమాదాలపై సీఎం చంద్రబాబు ఆవేదన..
- వ్యవస్థాగత లోపాలపై కీలక వ్యాఖ్యలు
- కొన్ని రాష్ట్రాల నామమాత్రపు రిజిస్ట్రేషన్లతోనే అసలు సమస్య అన్న సీఎం
- కాశీబుగ్గ ఘటన క్రౌడ్ మేనేజ్‌మెంట్ వైఫల్యమేనని స్పష్టీకరణ
- ప్రమాదాల నివారణకు పటిష్ఠ రెగ్యులేటరీ అథారిటీ అవసరమన్న ముఖ్యమంత్రి
- ప్రజల భద్రత కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశం




**అమరావతి**

తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల జరిగిన వరుస ఘోర ప్రమాదాలపై ఏపీ చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కర్నూలు, చేవెళ్ల బస్సు ప్రమాదాలు, కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట ఘటనలు అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. కేవలం విచారం వ్యక్తం చేయడమే కాకుండా ఈ ప్రమాదాల వెనుక ఉన్న వ్యవస్థాగత లోపాలు, పాలసీపరమైన సమస్యలను ఆయన ప్రస్తావించారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా టెక్నాలజీని వాడుకోవాలని, పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కర్నూలు బస్సు ప్రమాదంపై స్పందిస్తూ, క్షేత్రస్థాయిలో ఉన్న సంక్లిష్టతలను ముఖ్యమంత్రి వివరించారు. కేంద్ర ప్రభుత్వం నేషనల్ పర్మిట్లు ఇస్తున్నప్పటికీ, కొన్ని రాష్ట్రాలు నామమాత్రపు ఫీజులతో - మిగతా3లో



## ఛత్తీస్‌గఢ్‌లో ఒకే రైల్వే ట్రాక్‌పై మూడు రైళ్లు!

బిలాస్‌పూర్‌లో ఒకే ట్రాక్‌పైకి వచ్చిన రైళ్లు

ఒక ప్యాసింజర్ రైలు, రెండు గూడ్స్ రైలు

అప్రమత్తమై ఆపేసిన ప్యాసింజర్ రైలు లోకోపైలట్



## నాన్న ప్రధానిగా వస్తే.. ఆమె నిలదీసింది

- గుర్తుచేసుకున్న ప్రియాంక గాంధీ
- ప్రధానిమంత్రి అయిన తర్వాత మీరు మాకు కుళాయి ఏర్పాటు చేస్తానని
- ప్రధాని స్థానంలో ఉన్న ఆయన్ను ప్రజలు నేరుగా ప్రశ్నించే స్వేచ్ఛ ఉండేది
- మన దేశ రాజకీయాలకు మహాత్మా గాంధీ పునాది వేశారు.



## పాకిస్థాన్ కు వ్యతిరేకంగా పీఓకేలో జెన్ జీ నిరసనలు

- విద్యార్థుల ఆందోళనతో ఉద్రిక్తత
- పీఓకేలో మరోసారి మొదలైన ఆందోళనలు
- ఈసారి విద్యార్థుల నేతృత్వంలో నిరసనలు
- అధిక ఫీజులు, డిజిటల్ మార్కింగ్ విధానంపై ఆగ్రహం
- నిరసనకారులపై కాల్పులతో హింసాత్మకంగా మారిన ఉద్యమం

# ప్రపంచంతో పోటీ పడాలి

- చంద్రబాబు మంచి చేయకపోగా.. చెడు చేస్తున్నారు
- సమాజంలో విద్యార్థుల పాత్ర అత్యంత కీలకం
- రాజకీయాల్లో తులసి మొక్కల్లా ఎదగాలి
- 'కల్మషం లేని రాజకీయ వ్యవస్థ మీ దగ్గర నుంచే ప్రారంభం అవుతుంది
- మంచి రాజకీయాలకు బీజం విద్యార్థి దశలోనే పడుతుంది
- ఒక్క రాత్రిలోనే ఇవన్నీ జరగవు. ప్రణాళికాబద్ధంగా అడుగులు వేయాలి



**తాడేపల్లి**

గూగుల్ విషయంలో చంద్రబాబు క్రెడిట్ చోరీ చేశాడని ఆరోపించారు వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్. మెడికల్ కాలేజీల విషయంలో చంద్రబాబు మంచి చేయకపోగా.. చెడు చేస్తున్నారని అన్నారు. అలాగే, సమాజంలో విద్యార్థుల పాత్ర అత్యంత కీలకమని గుర్తు చేశారు. రాజకీయాల్లో తులసి మొక్కల్లా ఎదగాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ గురువారం పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గాల అధ్యక్షులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలపై వైఎస్ జగన్ చర్చించారు. అనంతరం వారితో వైఎస్ జగన్ మాట్లాడుతూ.. 'కల్మషం లేని రాజకీయ వ్యవస్థ మీ దగ్గర నుంచే ప్రారంభం అవుతుంది. మంచి రాజకీయాలకు బీజం విద్యార్థి దశలోనే పడుతుంది. మీరంతా జెన్ -తరంలో ఉన్నారు. భావి తరానికి మీరంతా దిక్సూచీ. రాజకీయాల్లో తులసి మొక్కల్లా ఎదగాలి. పలానా వాడు మన రాజకీయ నాయకుడు అని కాలర్ ఎగరేసేకునేలా మనం ఉండాలి. మనలో ఆ గుణాలను, వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలి. ఈ రాష్ట్రం మనది కాబట్టి.. ఈ రాష్ట్రం బాగుండాలని మనమంతా కోరుకుంటున్నాం. ఉద్యోగాలు సంపాదించుకునే పరిస్థితిలోకి ప్రతి విద్యార్థీ వెళ్లాల్సిన అవసరం ఉంది. కాని, ఆ పరిస్థితులు ఇప్పుడు ఉన్నాయా? ఒక్క రాత్రిలోనే - మిగతా3లో

# ప్రపంచంతో పోటీ పడాలి..

-మొదటిపేజీ తరువాయి

ఇవన్నీ జరగవు. ప్రణాళికాబద్ధంగా అడుగులు వేయాలి. ఒక నాయకుడు తన విజన్‌లో భాగంగా ఒక అడుగు వేస్తే, అవి ఫలితాలు ఇవ్వడానికి 10-15 సంవత్సరాలు పడుతుంది. అలాంటి ఆలోచనలు మనం చేయాలి. అది రియాల్టీలోకి వచ్చినప్పుడు భవిష్యత్తు తరాలు మారుతాయి. సమాజంలో విద్యార్థులుగా మీ పాత్ర అత్యంత కీలకం. మన ప్రభుత్వ హయాంలో విద్యావ్యవస్థలో గొప్ప మార్పులు తీసుకు వచ్చాం. కేజీ నుంచి పీజీ వరకూ మంచి చదువులు ఉండాలని భావించాం. పోటీ ప్రపంచంలో విజయాలు సాధించేలా మన ప్రభుత్వంలో ఆలోచనలు చేశాం. స్కూలుకు వెళ్లే పిల్లలకు ఓట్లు లేవని, ఏ రాజకీయ పార్టీ కూడా వారి గురించి పట్టించుకోదు. కాని, రేపు భవిష్యత్తును నిర్దేశించేది వాళ్లే. అందుకని స్కూళ్ల నుంచే మనం విప్లవాత్మక చర్యలు తీసుకు వచ్చాం. ప్రైవేటు స్కూల్స్‌తో పోటీపడేలా ప్రభుత్వ స్కూల్‌లను తీర్చిదిద్దాం. సీబీఎస్ఈ నుంచి ఐబీ వరకూ ప్రయాణం ప్రారంభించాం. ఆ స్థాయి విద్యను మన పిల్లలకు మనం ఇవ్వాలి.

**6,200 కోట్లు బకాయిలు..**

మనకు పోటీ ఇతర రాష్ట్రాలతో కాదు, మన పోటీ ప్రపంచంతోనే. ఎడెక్స్‌తో ఉచితంగా ఆన్‌లైన్ కోర్సులు ఇప్పించాం. ప్రపంచంలో అత్యుత్తమ యూనివర్శిటీలకు చెందిన కోర్సులు అందుబాటులోకి ఇచ్చాం. ఆయా యూనివర్శిటీలు సర్టిఫికెట్లు ఇచ్చేలా చేశాం. డిగ్రీల్లో కొత్త కోర్సులు తీసుకు వచ్చాం. మనం రాక ముందు 257 కాలేజీలకు మాత్రమే నాక్ రిజిస్ట్రేషన్ ఉంటే 2024 నాటికి 432కి పెరిగాయి. పూర్తి ఫీజు రియింబర్స్‌మెంట్ తీసుకు వచ్చింది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే. కేవలం విద్యాదీవెన అనే ఒకే ఒక పథకం కింద రూ.12,609 కోట్లు ఇచ్చాం. వసతి దీవెన కింద ప్రతి విద్యార్థికీ ఏడాదికి రూ.20వేలు ఇచ్చాం. చదువుల కోసం అప్పులు పాలు కాకుండా చూశాం. కాని, ఇవాళ అన్నింటినీ ధ్వంసం చేస్తున్నారు. పిల్లలు చదవకూడదు అనే ఉద్దేశంతో చంద్రబాబు పనిచేస్తున్నారు. ఏడు త్రైమాస కాల నుంచి ఫీజు రియింబర్స్‌మెంట్ పెండింగ్‌లో పెట్టారు. ఫీజు రియిబంర్స్‌మెంట్‌లో రూ.4,200 కోట్లు పెండింగ్ ఉంది. వసతి దీవెన కింద రూ.2,200 కోట్లు పెండింగ్. మొత్తంగా రూ.6,200 కోట్లు బకాయి పెట్టారు. పిల్లల చదువుల కోసం తల్లిదండ్రులు అప్పులు చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నాయకత్వం తీసుకోవాలి.

**1.2 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం..**

మన ప్రభుత్వ హయాంలో అక్షరాల ప్రభుత్వ రంగంలోనే 6.3 లక్షల ఉద్యోగాలు ఇవ్వగలిగాం. గ్రామ, వార్డు సచివాలయాల్లో



1.2 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం. 52 వేల మందిని ఆర్టీసీలో రెగ్యులరైజ్ చేశాం. హెల్త్ అండ్ మెడికల్ ఫ్యామిలీ వెల్ఫేర్‌లో కూడా భారీగా ఉద్యోగాలు ఇచ్చాం. ఇప్పుడు ఉద్యోగాలను కోత కోస్తున్నారు. ఎంఎస్ఎంఈ సెక్టార్‌లో 4.7లక్షల యూనిట్ల ద్వారా 33లక్షల ఉద్యోగాలు ఇచ్చాం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తోడుగా ఉందనే భావన ఎంఎస్ఎంఈలకు ఉండేది. క్రమం తప్పకుండా వారికి ప్రోత్సాహకాలు అందేవి. అందుకనే పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు వచ్చాయి.

**చంద్రబాబు చేసిందేంటి?.**

గూగుల్ విషయంలో చంద్రబాబు క్రెడిట్ చోరీ చేశాడు. అసలు చంద్రబాబు చేసింది ఏముంది?. సింగపూర్ నుంచి కేబుల్ తీసుకురావడానికి అంకురార్పణ చేసింది వైఎస్సార్‌సీపీ. అదానీ-గూగుల్‌కు 2022లో నోయిడా డేటా సెంటర్ అగ్రిమెంట్ ఉంది. మనం ఇక్కడ కూడా భూములు ఇచ్చాం, అన్ని ఏర్పాట్లూ జరిగాయి. ఆరోజు అడుగులు వేశాం కాబట్టి ఇప్పుడు గూగుల్ వస్తోంది. మూలపేట ప్రారంభించి మనం కట్టుకుంటూ వెళ్లాం కాబట్టి ఇప్పుడు మూలపేట పోర్టు జరుగుతోంది. భోగాపురం ఎయిర్‌పోర్టుకు అన్ని అనుమతులు తీసుకొచ్చి మనం శరవేగంగా నిర్మాణాలు చేశాం.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చంద్రబాబు చేస్తున్న అత్యంత దరిద్రపు పని. మంచి చేయకపోగా, చెడు చేస్తున్నాడు. 2019 వరకూ ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీలు 12. అప్పటికి చంద్రబాబు ఒక్కటి కూడా తేలేదు. ఐదేళ్లలో కోవిడ్ రెండేళ్లు తీసేస్తే, మూడేళ్లలో 17 మెడికల్ కాలేజీలు తీసుకు వచ్చాం. ప్రతి జిల్లాకో గవర్నమెంటు మెడికల్ కాలేజీ తీసుకు వచ్చాం. 17 కొత్త మెడికల్ కాలేజీల వల్ల 2,550 సీట్లు అందుబాటులోకి వస్తాయి. సగం సీట్లు ఉచితం, మిగిలిన సీట్లు తక్కువ రేటుకే అందుబాటులోకి వస్తాయి. మన పిల్లలు ఇక్కడే డాక్టర్లు అయ్యే అవకాశం ఉంటుంది. మెడికల్ కాలేజీలు సీట్లు ప్రారంభం అయ్యాయి. పాడేరు కూడా ఎన్నికల తర్వాత ప్రారంభం అయ్యింది. 800 సీట్లు అందుబాటులోకి వచ్చాయి.

**సీట్లు వద్దని లేఖ రాసిన వ్యక్తి చంద్రబాబు..**

పులివెందుల కాలేజీకి 50 సీట్లు కేంద్రం ఇస్తే.. వద్దంటూ చంద్రబాబు లెటర్ రాశాడు. మిగిలిన 10 కాలేజీలకు రూ.5వేల కోట్లు పెడితే చాలు. ఏడాదికి రూ.వేయి కోట్లు పెట్టినా చాలు. కాని, చంద్రబాబుకు మనసు రాదు. ఆయన పెట్టకపోయినా పర్వాలేదు, అలా వదిలేస్తే మేం వచ్చాక కట్టుకుంటాం. స్కాములు చేస్తూ అమ్మేస్తున్నాడు. ఇలాంటి వాటిపై ప్రశ్నలు వేసి, నిలదీసే బాధ్యత మీది. రాష్ట్రంలో కోటి సంతకాల కార్యక్రమం జరుగుతోంది. మీరంతా చురుగ్గా పాల్గొనాలి. గ్రామస్థాయిలో కూడా విద్యార్థి విభాగం, యూత్ విభాగం రావాలి. మీ చేతుల్లోనే భవిష్యత్తు ఉంది. మీరు ఎవర్ని డిసైడ్ చేస్తే.. ఆ ప్రభుత్వం వస్తుంది. విద్యార్థి, యువకులకు ఉన్న శక్తి అది. తటస్థులను, భావసారూప్యత ఉన్న వ్యక్తులను కూడా కలుపుకోవాలి. అసెంబ్లీ కేంద్రాల్లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ర్యాలీలు 11 నుంచి 12వ తేదీకి మార్పు జరిగింది. డిసెంబర్‌లో ఫీజు రియింబర్స్‌మెంట్‌పై ఆందోళనలు ఉంటాయి. అంతవరకూ చంద్రబాబుకు సమయం ఇద్దాం అని సూచించారు.

# రాజధానికి మీరు సలహాలు ఇవ్వొచ్చు

**విజయవాడ :** ప్రపంచ స్థాయి రాజధానిని నిర్మించాలని కూటమి ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. గత ప్రభుత్వం హయాంలో అమరావతిలో ఆగిపోయిన పనులను పునరుద్ధరిస్తోంది. మరోవైపు, పూర్తిస్థాయి రాజధాని నిర్మాణం కోసం అవసరమయ్యే నిధుల సేకరణకు ప్రయత్నాలు చేస్తోంది. వివిధ ఆర్థిక సంస్థల నుంచి రూ. 32,500 కోట్ల నిధులు సేకరించేందుకు సిద్ధం అయింది. ఈ నేపథ్యంలో కేవలం అమరావతి మాత్రమే కాకుండా.. ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ ప్రణాళికలను రూపొందించడంలో ప్రజలను కూడా భాగస్వాములు కావాలని తాజాగా ప్రభుత్వం పిలుపునిచ్చింది. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత 'విజన్ 2047' డాక్యుమెంట్‌ను రూపొందించడంలో మాతో చేరండి అని ప్రజలను ఆహ్వానించింది.'విజన్ 2047' డాక్యుమెంట్‌ను రూపొందించడంపై ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీసీఆర్డీఏ) ఓ ప్రకటన చేసింది. అందులో.. ఏపీసీఆర్డీఏ ప్రపంచ స్థాయి రాజధాని ప్రాంతాన్ని నిర్మించేందుకు 'విజన్ 2047'ను రూపొందిస్తోందని తెలిపింది. విజన్ కార్యచరణలో భాగంగా, ప్రజలు, వివిధ భాగస్వాముల నుండి రాజధాని ప్రాంతీయ అభివృద్ధి సంస్థ పరిధి కోసం ఆలోచనలు, సూచనలు, ప్రాధాన్యతలు, అభిప్రాయాలు సేకరిస్తున్నామని తెలిపింది. సీఆర్డీఏ ప్రాంతం సుమారు 8600 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో ఉందని తెలిపింది. ఇది దేశంలోనే అతిపెద్ద ప్రణాళికా ప్రాంతాలలో ఒకటని వెల్లడించింది. ఈ రాజధాని ప్రాంతంలో.. కృష్ణా, ఎన్‌టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఏలూరు జిల్లాల్లోని 56 మండలాలను ఉన్నాయని వివరించింది. విజయవాడ, గుంటూరు, అమరావతి, మంగళగిరి? తాడేపల్లి లాంటి నగరాలతో పాటు 900కు పైగా గ్రామాలు రాజధాని పరిధిలో ఉన్నాయని పేర్కొంది.ఈ క్రమంలో ప్రజలు వెల్లడించే అభిప్రాయాలు.. ఏపీసీఆర్డీఏ బృహత్ప్రణాళిక (మాస్టర్ ప్లాన్ ), విజన్‌కు తోడ్పడతాయని సీఆర్డీఏ ప్రకటనలో పేర్కొంది. ఈ మేరకు ఒక గూగుల్ ఫామ్ తయారు చేసింది. ఈ ఫామ్ నింపి సీఆర్డీఏ ప్రాంతం అభివృద్ధిలో పాలుపంచుకోవాలని ప్రజలను కోరింది. కాగా, ఈ సర్వేలో భాగస్వాములు కావాలనుకునే వారు సీఆర్డీఏ వెబ్‌సైట్ (ఇ·తీటజీ.జీజూ.ణనీల.తిని)లోకి వెళ్లి లింక్‌పై క్లిక్ చేయడం లేదా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి అభిప్రాయాలు తెలియజేయవచ్చు. గూగుల్ ఫామ్ ఇంగ్లీష్, తెలుగు భాషల్లో అందుబాటులో ఉంది. ఇక్కడ అడిగిన ప్రశ్నలకు టిక్ మార్క్ పెట్టి ప్రజలు తమ అభిప్రాయాలు తెలపవచ్చు. అయితే ఆంధ్రప్రదేశ్ వాసులు మాత్రమే కాకుండా.. విదేశాల్లో ఉన్నవారు.. ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కూడా, ఏపీ రాజధాని ప్రాంత అభివృద్ధిపై తమ అభిప్రాయాలు వ్యక్తం చేయొచ్చు.

**2028 నాటికి చట్టబద్ధత**

రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.



ప్రభుత్వ రంగ సంస్థల కార్యాలయాలు, ప్రైవేటు సంస్థల కార్యాలయాల నిర్మాణం జరుగుతోంది. బ్యాంకింగ్ రంగ సంస్థల కార్యాలయాల నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన జరగనుంది. ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ జరుగుతోంది. అయితే గత అనుభవాల దృష్ట్యా అమరావతిని చట్టబద్ధత చేయాల్సిన అవసరం ఉంది. సిఆర్డీఏ చెబుతున్నట్టు ఐదు జిల్లాల పరిధిలో దాదాపు తొమ్మిది వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నిర్మిస్తున్న అమరావతికి పార్లమెంట్ ఆమోదముద్ర తక్షణ అవసరం. గత అనుభవాల దృష్ట్యా ఇది కీలకం కూడా. చట్టబద్ధత కల్పిస్తే.. అమరావతి అనే దానిని కదిలించలేరు కూడా. అయితే 2029 ఎన్నికల నాటికి అమరావతిని ఒక రూపానికి తెచ్చి ప్రజలకు ఓటు అడగాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. అంటే కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేసి చట్టబద్ధత కల్పిస్తుందన్నమాట. అమరావతి రాజధాని లో నవ నగరాలు నిర్మించాలన్నది చంద్రబాబు ప్రణాళిక. అయితే గ్రేటర్ హైదరాబాద్ మాదిరిగా అమరావతిని నిర్మించి ప్రపంచంలోనే గుర్తింపు తీసుకురావాలన్నది ఆరాటంగా తెలుస్తోంది. అయితే 2014లో అందరి ఆమోదముద్రతో అమరావతి రాజధానిని ఎంపిక చేశారు చంద్రబాబు. పనులు కూడా ప్రారంభించారు. కానీ 2019లో అధికారం మారిపోయేసరికి మూడు రాజధానులు అంశం తెరపైకి వచ్చింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అమరావతి రాజధాని నిర్మాణాన్ని నిర్వీర్యం చేసింది. దాని పర్యవసానాలు అందరికీ తెలిసిన విషయమే. భూములు ఇచ్చిన రైతులు రోడ్డెక్కారు. వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. అయితే వారి ప్రార్థనలు ఫలించి టిడిపి కూటమి వచ్చింది. లేకుంటే వారి పరిస్థితి ఎలా ఉంటుందో కూడా ఊహించలేం. వైసీపీ అధికారంలోకి వచ్చి ఉంటే అమరావతి అనేది పూర్తిగా నిర్వీర్యం అయిపోయేది. గత అనుభవాల దృష్ట్యా అమరావతి రాజధాని నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్న సంకల్పంతో ఉంది కూటమి ప్రభుత్వం. అదే సమయంలో అమరావతిని కదిలించలేని స్థితిలోకి చేర్చాలని ఒక పట్టుదలతో ఉంది. అయితే అది 2028 లోనే చేయాలన్న తలంపుతో ఉంది. ఎందుకంటే ఆ సమయానికి అమరావతి రాజధాని నిర్మాణం ఒక కొలిక్కి వస్తుంది. అమరావతికి ఒక రూపు తెచ్చి.. పార్లమెంటులో బిల్లు పెట్టాలని చూస్తోంది టిడిపి కూటమి ప్రభుత్వం. అలా ఆ బిల్లును ఆమోదించి.. అమరావతిని శక్తివంతమైన నగరంగా మార్చాలన్నది చంద్రబాబు ప్రణాళిక. తద్వారా ప్రజలకు గట్టి సంకేతాలు పంపించనున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా డ్యామేజ్ చేయనున్నారు. అసలు అమరావతి విషయంలో స్టాండ్ ఏంటి అని వైసిపి చెప్పుకోలేని స్థితికి తేనున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ఏకపక్ష మద్దతు.. పార్లమెంటులో అమరావతి బిల్లు ప్రవేశ పెడితే ఏకపక్షంగా ఆమోద ముద్ర వేసే అవకాశం ఉంది. ఎందుకంటే అమరావతి రాజధానికి అన్ని పార్టీల మద్దతు ఉంది. ఒక్క వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తప్ప. అయితే ఆ పార్టీ జాతీయస్థాయిలో ఏ కూటమితో కూడా లేదు. తెలుగుదేశం, జనసేన ఎన్డీఏ కూటమిలో ఉంది. ఇండియా కూటమికి కాంగ్రెస్ నాయకత్వం వహిస్తోంది. వామపక్షాలు సైతం అదే కూటమిలో ఉన్నాయి. కాంగ్రెస్ తో పాటు వామపక్షాలు సైతం అమరావతి రాజధానికి జై కొట్టాయి. దీంతో బిల్లు ప్రవేశపెట్టడమే తరువాయి చాలా సులువుగా ఆమోదముద్ర వస్తుంది. చంద్రబాబులో కూడా అదే ధీమా. ఇప్పుడు గాని చట్టబద్ధత కల్పిస్తే రాజకీయంగా ఎటువంటి ప్రయోజనం ఉండదు. 2028 నాటికి అమరావతికి ఒక తుది రూపు తెచ్చి.. పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలన్న ఆలోచనలో చంద్రబాబు ఉన్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## టెక్నాలజీ వాడితే ప్రమాదాలు అరికట్టవచ్చు

-మొదటిపేజీ తరువాయి

వాహన రిజిస్ట్రేషన్లు చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. "కర్నూలులో ప్రమాదానికి గురైన బస్సు ఒడిశాలో రిజిస్టర్ అయింది. తెలంగాణ నుంచి ఆపరేట్ చేస్తున్నారు. ప్రమాదం జరిగింది ఏపీలో, బస్సు వెళ్లేది కర్ణాటకకు. కానీ చనిపోయింది తెలుగువారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ ప్రమాదాన్ని ఎలా చూడాలి?" అని చంద్రబాబు ప్రశ్నించారు. ఈ తరహా పాలసీ లోపాలపై చర్చించి సరిదిద్దకపోతే భవిష్యత్తులో మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు.

**కాశీబుగ్గ ఘటనకు అధికారుల వైఫల్యమే కారణం**

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనను ప్రస్తావిస్తూ, ఇది స్పష్టంగా క్రౌడ్ మేనేజ్‌మెంట్ వైఫల్యమేనని అన్నారు. ఏకాదశి సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని అంచనా వేయడంలో స్థానిక అధికారులు విఫలమయ్యారని అభిప్రాయపడ్డారు. "అక్కడి సీఐ, ఎస్పైకి తెలియకుండా ఇంత పెద్ద ఘటన ఎలా జరిగింది? క్రౌడ్ మేనేజ్‌మెంట్‌లో లోపం ఎక్కడ జరిగింది?" అని ఆయన నిలదీశారు. తెలంగాణలోని చేవెళ్ల బస్సు ప్రమాదంలోనూ భారీ ప్రాణనష్టం జరగడంపై విచారం వ్యక్తం చేశారు.

**పటిష్ఠమైన వ్యవస్థ అవసరం** ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు కేవలం స్పందించడమే కాకుండా, అవి మళ్లీ జరగకుండా చూడటమే ప్రభుత్వాల బాధ్యత అని చంద్రబాబు అన్నారు. ఇందుకోసం పటిష్టమైన రెగ్యులేటరీ అథారిటీ, స్పష్టమైన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ఉండాలని నొక్కిచెప్పారు. ప్రమాదాల్లో ఎక్కువగా నిరుపేదలే ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## ఉల్లి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

-మొదటిపేజీ తరువాయి

జోక్యం ద్వారా ఉల్లి కొనుగోలు ఒక్కటే రైతులుని ఆదుకోలేదని సీఎం చంద్రబాబు గ్రహించి గతంలో ఏ ప్రభుత్వం తీసుకోనటువంటి చారిత్రాత్మక నిర్ణయం తీసుకుని ప్రతి హెక్టారుకు 50 వేలు అందచేయాలని నిర్ణయించారని, దీనితో వేలాది మంది ముఖ్యంగా కర్నూలు ,కడప రైతులు పంట పాడై భారీ నష్టాల బారిన పడకుండా ప్రభుత్వం ముందుగానే చర్యలు తీసుకుందని వివరించారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా, ఉల్లి రైతులకు హెక్టార్‌కు ?50,000 చొప్పున నష్టపరిహారం అందించేందుకు తీసుకున్న నిర్ణయం రైతుకు నిజమైన అండగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో కర్నూలు జిల్లాలో 15232 హెక్టార్లలో, 23316 మంది రైతులకు 76.16 కోట్లు, కడప జిల్లాలో 5681 హెక్టార్లలో, 6400 మంది రైతులకు 28.41 కోట్లు మొత్తంగా 20,913 హెక్టార్లలో, 29,716 మంది రైతులకు ?104.57 కోట్ల రూపాయల లబ్ధి పొందబోతున్నారని, త్వరలోనే డబ్బులను రైతులకు అందచేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. రైతుల ప్రయోజనాలే తమ ప్రభుత్వానికి ప్రాధాన్యమని, ఏ ఒక్క రైతు కూడా నష్టపోకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఉల్లి పంటకు సంబంధించిన సమస్యలను ఆయా జిల్లాల్లో ప్రత్యేకంగా మానిటర్ చేయడానికి ప్రక్రియ మొదలుపెట్టామని అన్నారు. వాతావరణ మార్పులు, అనుకోని మార్కెట్ పరిస్థితులు వచ్చినా కూడా ప్రభుత్వం రైతు పక్షానే నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఉల్లి రైతులు ధైర్యంగా ఉండాలి. మీ సమస్యలు మా సమస్యలే. పంటకు తగిన రక్షణ, సరైన ధర కల్పించేందుకు ప్రభుత్వం మీతో ఉంది అని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు.

## అమరావతి చుట్టూ ఓఆర్ఆర్

-మొదటిపేజీ తరువాయి

పూర్తి చేశారు.అమరావతి రాజధాని చుట్టూ 190 కిలోమీటర్ల పొడవుతో అవుటర్ రింగ్ రోడ్డు నిర్మించాలన్నది ప్రణాళిక. ఈ ప్రాజెక్టు కోసం జాతీయ రహదారుల సంస్థ డిపిఆర్ సిద్ధం చేసింది. ఢిల్లీలోని జాతీయ రహదారుల సమస్త ప్రధాన కార్యాలయానికి పంపింది. దాదాపు 25 వేల కోట్ల రూపాయలతో ఈ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేయాలన్నది ప్రణాళిక. హైదరాబాద్కు మణిహారంగా నిలిచే ఔటర్ రింగ్ రోడ్డు పొడవు 158 కిలోమీటర్లు. అంటే అమరావతి రాజధాని లో 190 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తే.. అమరావతికి ఇది మణిహారంగా మారనుంది. 140 మీటర్ల వెడల్పుతో నిర్మించనున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించి భూ సేకరణ జరగనుంది. ఐదు జిల్లాల్లో జరిగే భూ సేకరణ కోసం ఒక్కో జిల్లాకు ఒక్కో జాయింట్ కలెక్టర్ ను నియమించింది. త్వరలో భూ సమీకరణ ప్రారంభం కానుంది.

## రాజకీయాలకు పురందరేశ్వరి గుడ్ బై



**రాజమండ్రి :** రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు పురంద్రీశ్వరి సంచలన నిర్ణయం తీసుకున్నారని తెలిసింది. రాజకీయాల నుంచి వైదొలగాలని భావిస్తున్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు కుమారుడు హితేశ్ చెంచురామ్ వచ్చే ఎన్నికల్లో ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారని తెలిసింది. ఈ మేరకు కుటుంబ సభ్యుల నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ లభించినట్లు ప్రచారం జరుగుతుంది. ఇటీవల కాలంలో నారా చంద్రబాబు నాయుడు, దగ్గుబాటి వెంకటేశ్వరరావు కుటుంబాల మధ్య సయోధ్య నెలకొనడంతో వచ్చే ఎన్నికల్లో ఆయనను పోటీకి దింపాలని కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇప్పటికే దగ్గుబాటి వెంకటేశ్వరరావు రాజకీయాల నుంచి రిటైర్ అయ్యారు. ఆయన పుస్తకాలు రాసుకుంటూ, మనవళ్లతో గడుపుతూ కాలక్షేపం చేస్తున్నారు. రాజకీయాల్లోకి తన కుమారుడు హితేశ్ చెంచురామ్ ను ఎప్పటి నుంచో రాజకీయాల్లోకి తీసుకురావాలని భావించినా కొన్ని అడ్డంకుల కారణంగా అది సాధ్యం కాలేదు.. ఇప్పుడు దగ్గుబాటి పురంద్రీశ్వరి రాజకీయాల్లో ఉన్నారు. ఆమె రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలిగా ఉన్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు 1990వ దశకంలో రాష్ట్ర రాజకీయాలను శాసించిన నేత. ఆయన రాజకీయాలకు దూరం కావడంతో పాటు పురంద్రీశ్వరి కూడా అదే నిర్ణయానికి వచ్చేటట్లు కనపడుతుంది. ఆమె కేద్రమంత్రిగా పనిచేశారు. రెండుసార్లు పార్లమెంటు సభ్యురాలిగా పనిచేశారు. ఆమె కూడా ఇక రాజకీయాల నుంచి రిటైర్ మెంట్ తీసుకుని కుమారుడు హితేశ్ చెంచురామ్ ను రాజకీయాల్లోకి తీసుకు వచ్చి తమ కుటుంబం నుంచి ఒకరు రాజకీయాల్లో కొనసాగేలా చూడాలన్నది కుటుంబ సభ్యుల నిర్ణయంగా కనిపిస్తుంది. అయితే దగ్గుబాటి హితేశ్ చెంచురామ్ ను ఎక్కడి నుంచి పోటీ చేయించాలన్న దానిపై ఇంకా క్లారిటీ రాలేదంటున్నారు. 2019 ఎన్నికలకు ముందే దగ్గుబాటి హితేశ్ చెంచురామ్ వైసీపీ లో చేరారు. అయితే నాడు ఆ ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఆయన విదేశాల్లో ఎక్కువ కాలం ఉన్నందున కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తినందున ఆయన స్థానంలో 2019 ఎన్నికల్లో దగ్గుబాటి వెంకటేశ్వరరావు పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అయితే నాటి నుంచి ఆయన రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఇక పురంద్రీశ్వరికి కూడా కేంద్ర మంత్రి పదవి రాకపోవడంతో ఇక రాజకీయాలకు స్వస్తి చెప్పాలని భావిస్తున్నారట. అందుకే వచ్చే ఎన్నికల్లో దగ్గుబాటి హితేశ్ చెంచురామ్ టీడీపీ నుంచి పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారని, ఇందుకు చంద్రబాబు కూడా ఓకే చెప్పినట్లు పార్టీ వర్గాల్లో నడుస్తుంది. దగ్గుబాటి హితేశ్ చెంచురామ్ ను పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేయించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయట.

# డేటా ఆధారిత పాలనకే ప్రాధాన్యం:

సీఎం చంద్రబాబు

**బాపట్ల నవంబర్ 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రాష్ట్రంలో డేటా ఆధారిత సమర్థ పాలన అమలు లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన డేటా ఆధారిత పాలన సదస్సులో ఆయన ప్రసంగించారు. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు సహా ఉన్నతాధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. సీఎం మాట్లాడుతూ, ప్రజలకు సులభమైన, పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గ్రామ సచివాలయాలను 'విజన్ యూనిట్స్'గా మార్చి, శాఖలన్నీ ఆన్‌లైన్ సేవలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని సూచించారు. ఇటీవల తుపాన్ సమయంలో రియల్ టైమ్ డేటా, టెక్నాలజీ వినియోగంతో ప్రాణ-ఆస్తి నష్టాన్ని తగ్గించగలిగామని పేర్కొన్నారు.ప్రతీ శాఖలో డేటాను సమీకరించేందుకు డేటా లేక్, రియల్ టైమ్ గవర్నెన్స్ మరింత బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు అంగన్‌వాడీ స్థాయి నుంచే డేటా అనుసంధానం, డిజిలాకర్ వాడకం పెంచాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం జరగకూడదని, శాఖల పనితీరుకు రేటింగ్ విధానాన్ని పరిశీలిస్తోన్నట్లు




వెల్లడించారు.బాపట్ల జిల్లా కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్, ఎస్పీ ఉమామహేశ్వర్, జాయింట్ కలెక్టర్ భావన, డీఆర్ఓ గంగాధర్ గౌడ్, సీఓ పి.ఏ.ఎస్. రాజు, ఆర్డీఓలు పి.గ్లోరియా, చంద్రశేఖర్ నాయుడు, వై.రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జనసేనలో చేరిన వైసిపి నాయకులు దాడి చిన్న బుజ్జి ఆధ్వర్యంలో 500 మంది కార్యకర్తలు







కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన తుమ్మలపల్లి రమేష్

**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామంలో వైసీపీ నుండి జనసేనలోకి భారీ చేరికలు జరిగాయి. వైసీపీ నాయకులు దాడి చిన్న బుజ్జి గారి ఆధ్వర్యంలో తుమ్మలపల్లి రమేష్ గారు సమక్షంలో 500 మంది జనసేన పార్టీలో చేరడం జరిగింది. ముందుగా దాడి చిన్న బుజ్జి గారికి తుమ్మలపల్లి రమేష్ జనసేన కండువా వేసి సాధారణంగా జనసేన పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ గారు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమిలో ముందుకు సాగుతూ పార్టీని బలోపేతం చేసుకుంటూ ప్రజా సమస్య ల పరిష్కార దిశగా ముందుకు సాగుతామని ప్రసంగించారు. కిర్లంపూడిలో బలమైన దాడిచిన బుజ్జి గారు పార్టీలోకి రావడం ఆనందంగా ఉందని, చిన్న బుజ్జి గారు మిగతా జనసైనికులను కలుపుకుని కిర్లంపూడి మండలంలో జనసేన పార్టీని తిరుగులేని శక్తిగా నిలుపుతారని అన్నారు. ఈ సందర్భంగా చిన్న బుజ్జి గారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాలు ఆశయాలు నచ్చి జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ గారి నాయకత్వంలో పనిచేయడానికి మేము జనసేన పార్టీలోకి వచ్చామని, జనసేన పార్టీని 2029 ఎలక్షన్లో తిరుగులేని శక్తిగా మరలు తిరుగులేని శక్తిగా మలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# తన కాన్వాయ్‌పై ఆర్జేడీ మద్దతుదారులు దాడి చేశారు

**పాట్నా :** బీహార్‌లో తొలి దశ పోలింగ్ కొనసాగుతుండగా, లఖిసరాయ్ నియోజకవర్గంలో తన కాన్వాయ్‌పై ఆర్జేడీ మద్దతుదారులు దాడి చేశారని బీహార్ ఉప ముఖ్యమంత్రి విజయ్ కుమార్ సిన్హా ఆరోపించారు. ఆర్జేడీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఆటవిక రాజ్యం తప్పదనడానికి ఈ ఘటనే నిదర్శనమని ఆయన అన్నారు.తన కాన్వాయ్‌పై చెప్పులు, ఆవు పేడ విసిరారని, రాళ్లతోనూ దాడి చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్జేడీ కార్యకర్తలు పోలింగ్ బూత్‌ను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించారని ఆయన పేర్కొన్నారు. దీనిపై ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఉప ముఖ్యమంత్రి ఆరోపించారు. ఈ విషయంపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని విజయ్ కుమార్ సిన్హా మీడియాతో చెప్పారు.ఈ ఉదయం అదే నియోజకవర్గంలో ఓటు హక్కు వినియోగించుకున్న విజయ్ సిన్హా ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని పిలుపునిచ్చారు. మరోవైపు, ఈ పరిణామంపై ఎన్నికల సంఘం స్పందించింది. ఈ ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలని భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాష్ట్ర డీజీపీని ఆదేశించినట్లు ఈసీ అధికారులు వెల్లడించారు.



## జంగల్ రాజా పరిపాలను వద్దు

బీహార్ ఎన్నికల సందర్భంగా అరారియాలో జరిగిన ర్యాలీలో ప్రధాని నరేంద్ర మోదీ కీలక ప్రసంగం చేశారు. మహా కూటమిపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్-ఆర్జేడీ కూటమికి దేశ భద్రత గురించి మాత్రమే కాకుండా దాని విశ్వాసం గురించి కూడా ఎటువంటి ఆందోళన లేదని ఆయన అన్నారు. మన సంస్కృతి, విశ్వాసాన్ని అగౌరవ పరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.బీహార్ ఎన్నికల సందర్భంగా అరారియాలో జరిగిన ర్యాలీలో ప్రధాని నరేంద్ర మోదీ కీలక ప్రసంగం చేశారు. మహా కూటమిపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్-ఆర్జేడీ కూటమికి దేశ భద్రత గురించి మాత్రమే కాకుండా దాని విశ్వాసం గురించి కూడా ఎటువంటి ఆందోళన లేదని ఆయన అన్నారు. మన సంస్కృతి, విశ్వాసాన్ని అగౌరవపరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాహుల్ గాంధీ పేరు చెప్పకుండానే, కాంగ్రెస్ నాయకులు బీహార్‌కు వచ్చి ఛఠీ మైయా పూజను డ్రామా అని పిలుస్తారని ప్రధాని మోదీ అన్నారు. ఇది ఛఠీ మైయాను అవమానించడం కాదా? ఇది మన విశ్వాసాన్ని అవమానించడమే అన్నారు. ఇలాంటి విషయాలు చెప్పినప్పుడు, ఆర్జేడీ ఎందుకు మౌనంగా ఉంటుంది. కుంభమేళా సమయంలో స్నానం చేయడాన్ని ఇదే కాంగ్రెస్ నాయకులు ఎగతాళి చేసేవారని ప్రధాని మోదీ అన్నారు. రామాలయ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తారు. వారికి రాముడిపై నమ్మకం లేదు. వారికి విశ్వాసం లేదు. రామ్‌లాల ప్రాణ ప్రతిష్ఠకు హాజరు కాలేదు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాంగ్రెస్ నేతలు రాముడిని ద్వేషిస్తారని ప్రధాని మోదీ ధ్వజమెత్తారు. "రాముడి ఆలయం ఎక్కడ నిర్మించామో, అక్కడ నిషాద్ రాజ్ కు కూడా ఒక ఆలయం ఉంది. వాల్మీకికి కూడా ఒక ఆలయం ఉంది. మాతా శబరికి కూడా ఒక ఆలయం ఉంది. రాముడిపై కోపం ఉంటే, వారి వద్దకు వెళ్లకండి, కానీ కనీసం ఇతర ప్రదేశాలకు అయినా వెళ్లండి" అని ప్రధాని మోదీ హితబోధ చేశారు.బహిరంగ సభలో ప్రసంగించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ, "ఈరోజు మొదటి దశ పోలింగ్ జరుగుతోంది. బీహార్ అంతటా సోషల్ మీడియాలో అద్భుతమైన చిత్రాలు వెల్లువెత్తుతున్నాయి. ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలు ఏర్పడుతున్నాయి. బీహార్ యువతలో అపూర్వమైన ఉత్సాహం ఉంది. ఇంకా ఓటు వేయని వారు, ఇళ్లను వదిలి బయటకు రాని వారు వీలైనంత త్వరగా ఓటు వేయాలని వినయంగా అభ్యర్థిస్తున్నాను. బీహార్ అంతటా ఒకే గొంతు ప్రతిధ్వనిస్తుంది.. అదే ఎన్డీఏ ప్రభుత్వం మరోసారి " అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.1990 నుండి 2005 వరకు 15 సంవత్సరాలు "జంగల్ రాజ్" బీహార్‌ను పాలించిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. "జంగల్ రాజ్" బీహార్‌ను నాశనం చేసిందని మండిపడ్డారు. ప్రభుత్వాన్ని నడపడం పేరుతో, బీహార్ ప్రజలను దోచుకున్నారు. ఆ 15 సంవత్సరాల జంగిల్ రాజ్ కాలంలో బీహార్‌లో ఎన్ని ఎక్స్‌ప్రెస్‌వేలు నిర్మించారు? సున్నా." అని అన్నారు. " కొన్ని రోజుల క్రితం, కాంగ్రెస్ ? ఆర్జేడీ వైరాన్ని బయటపెట్టాను. కాంగ్రెస్ తన ఉప ముఖ్యమంత్రి అభ్యర్థిని ఆర్జేడీకి వ్యతిరేకంగా నిలబెట్టింది. వారు మీడియా ఇంటర్వ్యూలు ఇస్తూ ఆర్జేడీ జంగిల్ రాజ్‌ను బయటపెడుతున్నారు. ఈ జంగిల్ రాజ్ కింద దళితులు, మహాదళితులు, చాలా వెనుకబడిన వర్గాలు ఎక్కువగా నష్టపోయాయని చెబుతున్నారు. ఎన్నికలు ఇప్పుడే జరిగాయి. ఫలితాలు వెలువడే నాటికి, వారు ఒకరినొకరు గొడవలతో విడిపోతారు." అని ప్రధాని మోదీ జోస్యం చెప్పారు.

## కోటిదీప మహెూత్సవంలో శివనామ స్మరణతో భక్తులతో కిటకిటలాడిన రామలింగేశ్వర దేవాలయం



**లక్కిరెడ్డిపల్లి, నవంబర్ 06** ప్రజా జ్యోతి మండలంలో శ్రీరామలింగేశ్వర దేవాలయం నందున కార్తీక పౌర్ణమి సందర్భంగా శివాలయంలో కోటి దీపోత్సవంలో కార్తీకదీపం వెలిగించడానికి వేలాదిగా తరలివచ్చిన భక్తులు.ఓం నమశ్శివాయ హర హర మహాదేవ శంభో శంకర శివాలయానికి పోటెత్తిన భక్తజన సందోహం ఆలయం ముందు భాగంలో వేలాది మంది మహిళలు కార్తీక దీపాలు వెలిగించి శివనామ స్మరణ తో పరవశించిన భక్తులు.

## నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**- ప్రతీ ఒక్కరూ హాజరు కావాలి**

**- ఎంపీపీ కిల్లి ఉషారాణి**



**పొందూరు, ప్రజా జ్యోతి న్యూస్ :**పొందూరు మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో నేడు శుక్రవారం నాడు సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపీపీ కిల్లి ఉషారాణి పత్రికా ప్రకటనలో తెలిపారు. మండలంలో ఉన్న ఎంపిటిసిలు , సర్పంచులు ,అధికారులు అందరూ హాజరు కావాలని కోరారు. ప్రతీ ఒక్క అధికారి మండలానికి సంబంధించిన పూర్తి వివరాలతో కార్యక్రమానికి హాజరు కావాలని తెలిపారు.

## రామాపురంలో ఘనంగా కోటి దీపోత్సవం



**నవంబర్ 6 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** కమలాపురం మండలం రామాపురం లో ఘనంగా కోటి దీపోత్సవం నిర్వహించిన ఆలయ నిర్వాహకుడు కాశీభట్ల సాయినాథ్ శర్మ. అత్యంత పురాతన క్షేత్రమైన రామాపురంలో పూజలు నిర్వహిస్తే ప్రజలకు మేలు జరుగుతుంది. పురాతన క్షేత్రమైన రామాపురం ఆలయం లో వెలసిన మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామి ఆశీస్సులు భక్తులు పొందాలని సాయినాథ్ శర్మ అన్నారు. మనస్ఫూర్తిగా సుబ్రహ్మణ్యస్వామిని ఎవరైతే స్వామివారిని దర్శిస్తారో వారికి నాగదోషం సర్పదోషం నవగ్రహ దోషం సర్వ దోషాలు తొలగిపోతాయని సాయినాథ్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపురం నియోజకవర్గ పరిధిలోని మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అతను పాకిస్థాన్ చరిత్రలోనే అత్యంత క్రూరమైన నియంత

**పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసీమ్ మునీర్‌పై**

**ఆ దేశ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ తీవ్ర వ్యాఖ్యలు**

**న్యూ ఢిల్లీ :** పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసీమ్ మునీర్ పై ఆ దేశ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మునీర్.. పాకిస్థాన్ చరిత్రలోనే అత్యంత క్రూరమైన నియంత అని, మానసికంగా స్థిరత్వం లేని వ్యక్తి అని సంచలన వ్యాఖ్యలు చేశారు. 2023 ఆగస్టు నుంచి అదియాలా జైలులో ఖైదీగా ఉన్న ఇమ్రాన్ ఎక్స్ వేదికగా ఈ ఆరోపణలు చేశారు.మునీర్ పాలనలో అణచివేత గతంలో ఎన్నడూ చూడని స్థాయిలో ఉందని, అధికార దాహంతో కళ్లుమూసుకుపోయిన ఆయన దాని కోసం ఎంతకైనా తెగిస్తారని ఇమ్రాన్ ఖాన్ దుయ్యబట్టారు. నవంబర్ 26 మే 9న మురిడ్కే ఘటనలను ప్రస్తావిస్తూ.. ఇవి అధికార దుర్వినియోగానికి స్పష్టమైన ఉదాహరణలని విమర్శించారు. పోలీసులు, భద్రతాసిబ్బంది తమ పార్టీ కార్యకర్తలను హత్య చేశారని ఆరోపించారు.నిరాయుధులైన పౌరులపై విచక్షణారహితంగా కాల్పులు జరపడం ఏ నాగరిక సమాజంలోనూ ఊహించలేమని ఖాన్ అన్నారు. మహిళలపై ఇంతటి క్రూరత్వం గతంలో ఎన్నడూ చూడలేదని పేర్కొన్నారు. తన భార్య బుష్రా బీబీని ఏకాంత నిర్బంధంలో ఉంచి అసీమ్ మునీర్ వేధిస్తున్నారని ఆరోపించారు. బానిసత్వంలో బతకడం కంటే మరణమే మేలని వ్యాఖ్యానించారు. అసిమ్ మునీర్ తనపై, తన భార్యపై అన్ని రకాల అన్యాయాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఏ రాజకీయ నాయకుడి కుటుంబం కూడా ఇంతటి క్రూరత్వాన్ని ఎదుర్కోలేదని ఇమ్రాన్ ఆవేదన వ్యక్తంచేశారు. ఆయన ఎన్ని చేసినా సరే తాను తలవంచను, లొంగిపోను అని మరోసారి స్పష్టం చేయాలనుకుంటున్నా అని తేల్చి చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వంతో సయోధ్యకు వెళ్లే ప్రసక్తే లేదని స్పష్టంచేశారు. షెహబాజ్ షరీఫ్ నేతృత్వంలోని కీలుబొమ్మ ప్రభుత్వంతోగానీ, సైనిక నాయకత్వంతోగానీ తమ పార్టీ చర్చలు జరపదని అన్నారు.

## ఒక తరం భవితను నాశనం చేశారు

**పట్నా:** 'బిహార్‌లో 15 ఏళ్ల ఆటవిక పాలనలో.. ఎన్ని ఎక్స్‌ప్రెస్‌వేలు నిర్మించారు?.. జీరో. కోసి నదిపై ఎన్ని వంతెనలు నిర్మించారు?.. జీరో. ఎన్ని పర్యాటక సర్క్యూట్‌లు అభివృద్ధి చేశారు?.. జీరో. యువతకు ఎన్ని క్రీడా సముదాయాలు నిర్మించారు?.. జీరో. ఎన్ని వైద్య కళాశాలలు వచ్చాయి?.. జీరో.. ఐఐటీ, ఐఐఎం కూడా జీరో'.. ఒక తరం భవిష్యత్తును ఆర్జేడీ నేతలు బుగ్గిపాలు చేశారు'.. అని ప్రధాని నరేంద్ర మోదీ గురువారం అరారియా(బీహార్)లో జరిగిన ఎన్నికల ర్యాలీలో పేర్కొన్నారు. ఇప్పుడు బిహార్‌లోని అన్నివైపుల నుంచి ఒకే ఒక మాట వినిపిస్తున్నదని అది 'మరోమారు ఎన్డీఏ సర్కార్' అని అన్నారు. మొదటి దశ పోలింగ్‌లో బీహార్ ఓటర్లు అభివృద్ధి కోసం ఓటు వేస్తారని, చొరబాటుదారులను గుర్తించి, వెనుకను పంపుతారన్నారు. ఆర్జేడీ-కాంగ్రెస్ కూటమి.. చొరబాటుదారులను అక్రమంగా భారత పౌరులుగా మార్చడానికి ప్రయత్నిస్తోందని ప్రధాని ఆరోపించారు. ఆర్జేడీ జంగిల్ రాజ్.. బిహార్‌పై దాడి చేసిందని, జంగిల్ రాజ్ అంటే. పిస్టల్, క్రూరత్వం, అవినీతి దుర్మార్గపు పాలన అని అన్నారు. తొలి దశ ఓటింగ్ గురించి ప్రధాని మోదీ మాట్లాడుతూ, రాష్ట్రంలోని పలు మూలల నుండి సోషల్ మీడియాలో పలు ఫోటోలు వస్తున్నాయని అన్నారు. ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాల వద్ద పొడవైన క్యూలు కనిపిస్తున్నాయని, మహిళలు ఓటు వేసేందుకుపెద్ద సంఖ్యలో వస్తున్నారన్నారు

# కార్తిక పౌర్ణమి సందర్భంగా ఘటిక సిద్దేశ్వర ఆలయాన్ని సందర్శించిన...మన్నేటి...





**ఉదయగిరి నవంబర్ 6(ప్రజా జ్యోతి న్యూస్)**శివునికి ఎంతో ఇష్టమైన కార్తీక మాసంలో వచ్చే కార్తిక పౌర్ణమి సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి , ఘటిక సిద్దేశ్వరం ఆలయంలో కార్తీక దీపాలను వెలిగించి, వేద పండితులు సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ,ఆయు ఆరోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు కలగాలని వేద పండితులు ఆశీర్వదించడం జరిగింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆ మహాశివునికి పాలాభిషేకం చేయడం ఎంతో సంతోషకరమని తెలియజేశారు.అనంతరం శ్రీ శ్రీ శ్రీ సద్గురు కాశినాయన నిత్య అన్నదాన భోజనశాల ను సందర్శించి అక్కడ భోజనం భుజించడం జరిగింది. రాబోవు రోజుల్లో కటిక సిద్దేశ్వర ఆలయం ఎంతో అభివృద్ధి చెందుతుందని అక్కడికి వచ్చిన భక్తులకు తెలియజేయడం జరిగింది. అనంతరం వచ్చిన భక్తులకు పోలీస్ శాఖ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసిన ఉదయగిరి సర్కిల్ పరిధిలో సిఐ గారు మరియు ఎస్ఐ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, గంగాధర్ నారాయణరెడ్డి నాగేంద్ర రెడ్డి పాల్గొనడం జరిగింది.

# 2025 గ్లోబల్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న డాక్టర్ చౌటూరు మనోజ్ కుమార్



**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి న్యూస్.** విద్యారంగంలో విశేష కృషి చేసి, బోధనా విధానాల్లో వినూత్నతను ప్రదర్శించినందుకు కడప కె.ఎస్.ఆర్.ఎం డిగ్రీ పీజీ కళాశాల హెచ్ ఎస్ విభాగం అధ్యాపకులు డాక్టర్ చౌటూరు మనోజ్ కుమార్ గారు గ్లోబల్ ఎడ్యుకేటర్స్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2025 ను స్వీకరించారు. హైదరాబాద్ టీహబ్ ప్రాంగణంలో బ్రెయిన్ ఓ విజన్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఈ అవార్డు కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి.ఎన్. ప్రసాద్ మాట్లాడుతూ, "విద్యారంగం మరియు పరిశోధనల్లో చౌటూరు మనోజ్ గారి నిరంతర కృషికి ఈ గౌరవం న్యాయమైన గుర్తింపు" అని తెలిపారు. నిర్వాహకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో, బోధనలో క్రియాత్మక ఆవిష్కరణలు మరియు పరిశోధన ఫలితాల ప్రాతిపదికగా విజేతలను ఎంపిక చేసినట్లు తెలిపారు. కళాశాల వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి గారు, "డాక్టర్ మనోజ్ గారి ప్రయోగాత్మక బోధన విధానాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, అభ్యాసం పట్ల ఆసక్తి పెంపొందించాయి. ఈ అవార్డు మా సంస్థ ప్రతిష్టను మరింత పెంచింది" అని అభినందనలు తెలిపారు. అవార్డు స్వీకరించిన అనంతరం డాక్టర్ చౌటూరు మనోజ్ కుమార్ మాట్లాడుతూ, "విద్యార్థుల భవిష్యత్తు బలోపేతమే నా లక్ష్యం. ఇదో ప్రేరణ. విద్యారంగంలో ఇంకా సేవ చేయడానికి కట్టుబడి ఉన్నాను" అని వెల్లడించారు.

# ప్రభుత్వ పాఠశాలలోని పిల్లలతో కలిసి కాకర్ల సునీల్ జన్మదిన వేడుకలు నిర్వహించిన....

మన్నేటి వెంకటరెడ్డి..

**ఉదయగిరి నవంబర్ 6 (ప్రజా జ్యోతి న్యూస్)** ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఉదయగిరి శాసనసభ్యుల తమ్ముడు కాకర్ల సునీల్ పుట్టినరోజు ని పునస్కరించు కొని ఉదయగిరి మండలం కొండాయపాలెం పంచాయతీ మన్నేటి సన్న ఎల్లారెడ్డి సుబ్బమ్మ స్కూల్ నందు స్కూల్ పిల్లల తో కలసి పుట్టిన రోజును జరుపుకోవటం జరిగినది. ఈ యొక్క పుట్టినరోజున స్కూల్ పిల్లలందరికీ భోజనం చేయు నూతన ప్లేట్స్ పంచటం జరిగినది .ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ దేవును ఆశీస్సులు అందజేయాలి అని దేవుని ప్రార్థించటం జరిగింది. ఈ యొక్క కార్యక్రమం లో స్కూల్ టీచర్స్ మరియు సర్పంచ్ శ్రీరాములు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు నారాయణ రెడ్డి గానుగపెంట, మట్ల వెంకటేశ్వర్లు, వెంగళరావు, హరీష్ యాదవ్,బొగ్గవరపు శ్రీహరి, గెట్టిబోయిన దినేష్,పావులూరి వెంగయ్య, కొమర్ల గురుప్రసాద్, కొండాయపాలెం పంచాయతీ తెలుగుదేశం పార్టీ నేతలు పాల్గొనటం జరిగింది.



# మన ఫౌండేషన్ తరపున వేమవరపు ఆదిత్య కు 10000 ఆర్థిక సహాయం అందించిన..... మన్నేటి



**ఉదయగిరి నవంబర్ 6(ప్రజా జ్యోతి న్యూస్)** మండల కేంద్రమైన ఉదయగిరి లోని గొల్లపాలెం లో ఉంటున్న వేమవరపు ఆదిత్య అనే యువకుడు గత కొంతకాలం కిందట బైక్ యాక్సిడెంట్లో గాయపడి ఆర్థికంగా చాలా ఇబ్బంది పడుతూ ఉన్నాడు తల్లి అతని బాగోగులు చూసుకుంటూ ఆర్థికంగా ఇబ్బంది పడుతన్నారు అని అనితెలుసుకున్న మన ఫౌండేషన్ అధినేత తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మన్నెటి వెంకటరెడ్డి యాక్సిడెంట్ అయి మంచం లో ఉన్న యువకుడు వేమవరపు ఆదిత్య కు ఆర్థిక సహాయాన్ని మన ఫౌండేషన్ తరపున మన ఫౌండేషన్ సభ్యుల చేత ఆదిత్య కు ఆర్థిక సహాయం అందించడం జరిగిందిఉదయగిరి నియోజకవర్గం లో ఆపదలో ఉన్న ప్రతి కుటుంబాన్ని పరమర్శిస్తూ వారి ఆర్థిక పరిస్థితులను తెలుసుకుంటూ వారికి అనేక రకాలుగా మన ఫౌండేషన్ తరపున ఎంతోమంది పేదవారికి సహాయపడుతూ ఆపద్బాంధవుడులా ఆదుకుంటూ ఉన్న మన్నెటి వెంకటరెడ్డి ఇలాంటి నాయకుడు ప్రజల మనిషి ని దేవుడు చల్లగా చూడాలని వేమవరపు ఆదిత్య వారి కుటుంబము పలువురు ఆయనను అభినందిస్తూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మట్ల లక్ష్మయ్య ,వెంగళరావు, కాంతారావు ,మట్ల వెంకటేశ్వర్లు, ఆవుల శ్రీను ,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సీజన్ వ్యాధిలో పై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండండి







-మలేరియా అధికారి ఆధ్వర్యములో సబ్ యూనిట్ సమావేశము ఆర్ రామచంద్ర

**రాయచోటి, 06 నవంబర్ ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో వర్షాకాలంలో జ్వరము కేసులు తెలిసిన వెంటనే స్థానిక సిబ్బంది ని అప్రమత్తము చేసి వెంటనే నివారణ చర్యలు చేపట్టాలి . డెంగీ , మలేరియా, చికెన్ గున్యా మరియు వైరల్ జ్వరాలు వచ్చినపుడు, లార్వా, నివారణ , ఇండోర్ పిచికారి , ఫాగ్గింగ్ ప్రక్రియ చేయాలి. నివారణ ప్రక్రియ చేసిన తరువాత జిల్లాకు నివేదిక పంపాలి.ఫ్రైడే డ్రై డే లో ప్రతి సబ్ యూనిట్ అధికారి పాల్గొని వారి పరిధి లోని సచివాలయం లో పూర్తి కావాలి. అదే విధముగా వెక్టార్ కంట్రోల్ యాప్ ప్రతి వారము సచివాలయం పరిధి లోని గుర్తించిన సమస్యలను యాప్ లో నమోదు చేయాలి. ఈ రోజు 4 ఫోగ్గింగ్ యంత్రాలను జిల్లాలను పంపిణీ చేసారు. ఫోగ్గింగ్ చేసే విధానము డెమో చేసి చూపించారు. రాయచోటి రూరల్ కు ఒకటి , రాజంపేటకు ఒకటి, కలికిరి సబ్ యూనిట్ లకు పంపిణి చేసినారు. ఒకటి జిల్లా మలేరియా ఆఫీస్ లో రిజర్వు లో ఉంచారు. ఈ కార్యక్రమమునకు సుబ యూనిట్ అధికారులు, కాంట్రాక్టర్ లు ఐన రాజ్ కుమార్, నాగ ప్రసాద్ పాల్గొన్నారు .

# అల్లాడపల్లి దేవాలాలకు చేరుకున్న భక్తి చైతన్య పాదయాత్ర కమిటీసాదరంగా ఆహ్వానించిన బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏటూరు రామచంద్రా రెడ్డి




**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి నవంబర్ 6 న్యూస్** కర్నూలు నుండి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనార్థం పాదయాత్రగా బయలుదేరిన భక్తి చైతన్య పాదయాత్ర కమిటీ గురువారం అల్లాడపల్లి దేవాలయాలను సందర్శించింది. ఈ సందర్భంగా బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏటూరు రామచంద్రా రెడ్డి, ముకుంద రెడ్డి, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాదయాత్ర బృందానికి ఘన స్వాగతం పలికారు. యాత్రికుల ఉత్సాహాన్ని పెంపొందిస్తూ, వారికి అవసరమైన సహకారాన్ని అందిస్తామని పేర్కొన్నారు. భక్తులతో కలిసి కొంత దూరం నడుస్తూ యాత్రలో పాల్గొన్నారు. తిరుమలయాత్రలో భాగంగా ఈ బృందం కడప జిల్లా మీదుగా ప్రయాణించే అవకాశం ఉండడంతో, కడప జిల్లాలో వారికి ప్రత్యేక ఆతిథ్యం అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఏటూరు రామచంద్రా రెడ్డి తెలిపారు. "భగవంతుని సేవ, భక్తుల సేవ చేయడం మా అదృష్టం. భక్తుల యాత్ర విజయవంతం కావాలనే మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం" అని ఆయన పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వర స్వామి రథాన్ని కడప జిల్లాకు ఆహ్వానించడానికి ప్రత్యేకంగా వచ్చిన ఏటూరు రామచంద్రా రెడ్డి, ముకుంద రెడ్డి మరియు వారి స్నేహిత బృందానికి పాదయాత్ర కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు తమ కృతజ్ఞతలు తెలియజేశారు

# 100 రూపాయల ప్రమాద బీమా కార్యకర్తలకు ధీమా

కార్యకర్తల సంక్షేమ నిధి కుటుంబ సభ్యుడిని కోల్పోయిన వారికి ఆర్థిక భరోసా

ప్రమాదంలో చనిపోయిన పలువురు కార్యకర్తలకు 5లక్షల జీవిత బీమా చెక్కులు పంపిణీ చేసిన - బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

**బద్వేల్ నవంబర్ 6 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వివిధ అనారోగ్య, ప్రమాదాలలో చనిపోయిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వరికుంట్ల సుబ్బయ్య, పోతాపి చిన్నయ్య, ఎంబడి చెవురమ్మ, కూరాకు జై సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులకు కార్యకర్తల సంక్షేమ నిధి నుండి మంజూరైన ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కులను గురువారం నాడు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ వారి కుటుంబ సభ్యులకి అందజేశారు. అనంతరం విజయమ్మ విలేకరులతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువ నేత నారా లోకేష్ ఆలోచనలతో రూపుదిద్దుకున్న కార్యకర్తల సంక్షేమనిధి కుటుంబ సభ్యులను కోల్పోయిన కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీ కూడా కార్యకర్తల సంక్షేమాన్ని కర్తవ్యం గా భావించడం లేదని ఒక్క తెలుగుదేశం పార్టీ మాత్రమే 100 రూపాయల ప్రమాద బీమా చెల్లించిన వారికి ఐదు లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తుందన్నారు. ప్రమాదంలో, వివిధ అనారోగ్య కారణాలతో చనిపోయిన కార్యకర్తల కుటుంబాలను కార్యకర్తల సంక్షేమ నిధి నుండి ఆర్థిక సాయం చేసి ఆదుకోవడం చంద్రబాబు నాయుడు దాతృత్వానికి నిదర్శమని కొనియాడారు.



# ఆహార్ హోమ్ ఫుడ్స్ నూతనంగా ప్రారంభోత్సవం






**ప్రజా జ్యోతి న్యూస్ నవంబరు 05** కర్నూల్ నగరంలో వెంకటరమణ కాలనీ మెయిన్ రోడ్ లో ఆహార్ హోమ్ ఫుడ్స్ అండ్ స్వీట్స్ షాపు యజమానులు మాధవరెడ్డి, ఉదయ్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయ్ రెడ్డి మాట్లాడుతూ ఆహార్ హోమ్ ఫుడ్స్ ను కర్నూల్ లో ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ బ్రాంచ్ ను ఓపెన్ చేయకముందే మా బ్రాంచ్ లు అనంతపురంలో రెండు కలవన్నారు అనంతపురంలో మా షాపులకు మంచి గుర్తింపు ఉందన్నారు కారణం హోమ్ ఫుడ్స్ ను ప్రజలకు మంచి క్వాలిటీతో అందిస్తామన్నారు. కర్నూలులో ఈ షాపు మొదటిది అన్నారు దీనిని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు ఎందుకంటే మారుతున్న కాలంలో ఇంటి వంటలని ప్రజలు ఎక్కువగా ఇష్టపడుతున్నారు కావున మా షాపులో మంచి నాణ్యమైన నెయ్యి,బెల్లంతో స్వీట్స్ ను తయారు చేస్తామన్నారు. మన షాపులో నువ్వు లడ్డు,బర్ఫీ,రవ్వ లడ్డు,ఉలవ లడ్డు,మిల్లెట్ లడ్డు, ఓలిగలు అన్ని రకాలైన పిండి పదార్థాలు దొరుకునన్నారు మన షాపులో నిప్పట్లు స్పెషల్ గా దొరుకునన్నారు. మన షాపులో 75% స్వీట్లను బెల్లంతో తయారు చేస్తామన్నారు. 25%చక్కరతో తయారు చేయబడును ఇక్కడ స్టార్టింగ్ కిలో 280 నుండి 700 రూపాయల వరకు ప్రైస్ కలదు అన్నారు. కొంతమంది కస్టమర్లు అనంతపురంలో ఈ షాపులను సందర్శించి స్వీట్స్ ను తీసుకెళ్లామన్నారు కర్నూలులో కూడా ప్రారంభించడం చాలా సంతోషకరమన్నారు ఎందుకంటే స్వీట్స్ చాలా రుచికరంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

# అత్యంత మానవత్వం తో స్పందించి ఈ కుటుంబానికి అండగా నిలబడండి

**(ప్రజా జ్యోతి న్యూస్) నవంబరు 05** వెల్దుర్తి మండలం నర్సాపురం గ్రామానికి చెందిన మధు ఇరవై ఒక్క సంవత్సరాల యువకుడు, ఆయన తండ్రి పెద్ద మాధవ స్వామి, హై షుగర్ పేషంట్ అతని కాలు గాయపడి షుగర్ తో మానకుండా చాలా బలహీన పడిపోయింది. అమ్మ కృష్ణవేణి వ్యవసాయ కూలీ, మధు అక్క మాదేవి ని మునగాలపాడు గ్రామంలోని ఒక వ్యక్తి ఇచ్చి వివాహం చేశారు ఆ వ్యక్తి కూడా వ్యసనపరుడు వారి అక్కను అనేక విధాలుగా శారీరకంగా, మానసికంగా వేధించి కేవలం మూడు నెలలు కూడా కాపురం చేయకుండా నే వదిలి వేయడం జరిగింది, దిక్కుతోచని ఆమె కూడా నరసాపురం పుట్టింటికి చేరి తల్లిదండ్రులు మరియు మధు వద్దే ఉంటోంది. తన కుటుంబాన్ని చక్కగా పోషించాలనే మంచి ఉద్దేశంతో మధు నరసాపురం గ్రామంలోనే తనకు వచ్చిన పంచర్ షాప్ ను పెట్టుకుని అక్కడ ఉన్న మోటార్ వెహికల్స్ టైర్ల కు పంచర్లు, గాలి పట్టడం వృత్తిని చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. నెలరోజుల క్రితం అనుకోకుండా అతను పంచర్ వేస్తున్న సమయంలో గాలి ఎక్కువైనా కారణంగా టైర్ పెద్ద శబ్దం తో పగిలి అందులో ఉన్న డిస్క్ అతని తలకు బలంగా తాకడంతో అతను చాలా తీవ్రంగా గాయపడ్డాడు కోమాలోకి వెళ్లిపోవడం జరిగింది అతనిని తల్లిదండ్రులు చాలా దుఃఖంతో బాధపడుతూ అతనిని తీసుకుని కర్నూల్ గవర్నమెంట్ పెద్ద హాస్పిటల్ లో చేర్పిస్తే మూడు రోజులు ట్రీట్మెంట్ తర్వాత అతను కోలుకోలేక మరణించడం జరిగింది. ఇప్పుడు ఆయన కుటుంబం ఉన్న ఒక్కగానొక్క కొడుకుని పోగొట్టుకొని తీవ్రమైన దుఃఖంలో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు, మిత్రులార వున్న ఒక్క కొడుకును, చెట్టంత ఎదిగి అండగా ఉండాల్సిన కుమారుడ్ని పోగొట్టుకొని అనేక కష్టనష్టాలతో ఆనారోగ్యంతో, అప్పులతో అల్లాడుతున్న ఆ కుటుంబానికి చేయూతగా నిలుద్దాం మనకు చేతనైన చిన్న సహాయం అయిన అందించండి. తప్పకుండా ప్రతి ఒక్కరూ మానవత్వం తో స్పందించి ఆదుకోండి. మూడు, నాలుగు రోజుల్లో వారికి సహాయం అందిద్దాం దయవుంచి స్పందించండి. నిరుపేద లకు చేసిన సహాయం మన కుటుంబానికి తప్పకుండా మేలుచేస్తుంది నేను ఒక్కన్ని చేస్తే చాల చిన్న సహాయం మనమందరం కలిసి చేస్తే కొంత గొప్ప సహాయం అవుతుంది. హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ ఫోన్ ఫే నెంబర్ వాల్మీకి మేకల సురేష్ 8142727442



# రికవరీ చేసిన 669 ( విలువ రూ. 1 కోటి 20 లక్షలు ) మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేసిన.




కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు.






**ప్రజా జ్యోతి న్యూస్ నవంబర్ 05** కర్నూలుజిల్లా పోలీసు కార్యాలయంలో 3 వ మొబైల్ రికవరీ మేళా కార్యక్రమం. లింకును క్లిక్ చేసి సెల్ ఫోన్లు పోగోట్టుకున్న బాధితులు ఆ మొబైల్ ఫోన్ వివరాలు నమోదు చేయండి. ఉచితంగా సెల్ ఫోన్ రికవరీ చేస్తాం. ఎలాంటి రుసుము లేదా ఫీజు గాని ఉండదు. పోలీసు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి బుధవారం కర్నూలు సైబర్ ల్యాబ్ పోలీసులు రికవరీ చేసిన 669 మొబైల్ ఫోన్స్ జిల్లా పోలీసు కార్యాలయంలోని పేరడ్ మైదానంలో మొబైల్ రికవరీ మేళా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మొబైల్ ఫోన్ల ను బాధిత ప్రజలకు అందజేశారు. ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ గారు మీడియాతో మాట్లాడారు .ప్రజలు ప్రయాణాలలో,రైల్వేస్టేషన్లు, జాతరలు, ఉత్సవాలలో ఇలా పలు చోట్ల మొబైల్స్ ను పొగోట్టుకుంటు న్నారన్నారు. ఆంధ్రప్రదేశ్,కర్నాటక,మహరాష్ట్ర, తెలంగాణ మరియు పలు జిల్లాల నుండి రికవరీ చేసేందుకు కృషి చేసిన ప్రతి ఒక్క పోలీసును, ప్రత్యేకంగా సైబర్ ల్యాబ్ పోలీసులను అభినందిస్తున్నామన్నారు. ఇటీవల కాలంలో మొబైల్ ఫోన్ అనేది మన జీవితంలో ఒక భాగంగా ఉందన్నారు. ప్రతి రోజూ ప్రతి పని లో మొబైల్ ఉపయోగం ఉంటుందన్నారు .మొబైల్ లో మనకు సంబంధించిన స్టడీ యాప్స్,చిన్న పిల్లల ఫోటోలు,ఆన్ లైన్ బ్యాంకు ఖాతా వ్యవహారాలు పర్సనల్ వివరాలు,ఫోన్ నెంబర్లు, వ్యాపార లావా దేవిలు,అటాచ్ మెంట్స్, సెంటిమెంట్స్,ఇలా చాలా మిస్ అవుతూ ఉంటారన్నారు. ఈ సంవత్సరంలో మూడవ సారి మొబైల్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఎవరైనా మొబైల్ పోగోట్టుకుంటే వెంటనే కర్నూలు పోలీసు వెబ్ సైట్ ఓపెన్ చేయండి కర్నూలు పోలీసులు కృషి చేస్తారన్నారు. 669 మొబైల్స్ లలో అత్యధికంగా రికవరి చేసిన కర్నూలు ఫోర్త్ టౌన్ పియస్- కర్నూలు డిఎస్పీ ఆఫీసు అటాచ్ మెంట్ లో పని చేస్తున్న శేఖర్ బాబు 96 మొబైల్స్, ఆదోని టు టౌన్ పియస్ కు చెందిన నాగరాజు 30 మొబైల్స్ ,ఇస్వి పియస్ కు చెందిన రామచంద్ర 16 మొబైల్స్ రికవరీ చేయడంతో జిల్లా ఎస్పీ గారు అభినందించి , ప్రశంసా పత్రాలు అందజేశారు. సెల్ ఫోన్ పొగోట్టుకున్న బాధితులు రికవరీ చేసి ఇచ్చినందుకు జిల్లా ఎస్పీ గారికి, సైబర్ ల్యాబ్ పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు. 1) మాధవ రెడ్డి,కర్నూలు, పెద్దమార్కెట్. నా మొబైల్ ను జనవరి 2024 లో కర్నూలు కొత్తబస్టాండు దగ్గర పొగోట్టుకున్నాను. నా ఫోన్ ను కర్నాటక రాష్టం లో రికవరీ చేయడం చాలా ఆనందంగా ఉందని జిల్లా ఎస్పీ గారికి కృతజ్ఞతలు తెలిపారు. 2) శాంతకుమారి కర్నూలు కర్నూలులో ఉన్న వావిలాల స్విమ్మింగ్ పూల్ దగ్గర మా అబ్బాయి మొబైల్ పొగోట్టుకున్నాడు. ఏప్రిల్ నెలలో మా అబ్బాయి చదువుకునే యాప్స్ అన్ని మొబైల్ లో ఉండేవి చదువుకునే డేటా అంతా పరీక్షల సమయంలో పోవడంతో చాలా ఇబ్బందిగా ఉండేది. మొబైల్ కోడుమూరు లో దొరకడం చాలా ఆనందంగా ఉందని జిల్లా ఎస్పీ గారికి కృతజ్ఞతలు తెలిపారు. 3) హారిక కర్నూలు వెంకటరమణ కాలనీ దగ్గర నా మొబైల్ పోయింది. నా మొబైల్ ను మహరాష్ట్ర లో రికవరీ అయింది. నా మొబైల్ దొరకడం నాకు చాలా ఆనందంగా ఉందని జిల్లా ఎస్పీ గారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్,సిఐలు తేజమూర్తి, కేశవరెడ్డి, నాగరాజా రావు,శివశంకర్,సైబర్ ల్యాబ్ సిఐ వేణుగోపాల్,సైబర్ ల్యాబ్ టెక్నికల్ టీం పోలీసులు పాల్గొన్నారు.

# అందరికీ నమస్కారం,

**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈనెల 6వ తేదీన అనంతపురంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద వైఎస్ఆర్‌సీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో 'కోటి సంతకాల సేకరణ' కార్యక్రమం లో లిముఖ్య అతిథులుగా వైఎస్ఆర్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి అన్న గారిని కలిసిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి చుక్కలూరు దిలీప్ రెడ్డి,అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి పామిడి సూరి. వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేసు, పామిడి టౌన్ వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షుడు తుల్లా భాయ్, పామిడి పట్టణ విద్యార్థి అధ్యక్షులు జిలాన్, వంకరాజుకల్లువ బోయసూరి, జాకీర్ కరీముల్లా వైఎస్ఆర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## రామలింగేశ్వర నగర్ లో కార్తిక వనభోజన కార్యక్రమం



**(ప్రజా జ్యోతి న్యూస్) నవంబరు 05** కర్నూల్ నగరం రామలింగేశ్వర నగర్ లోని పార్కులో వనభోజన కార్యక్రమం 44 వ వార్డ్ కార్పొరేటర్ రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ వన భోజన కార్యక్రమం ను మొదటిసారిగా నిర్వహిస్తున్నా మన్నారు ఈ కార్తిక వనభోజన కార్యక్రమంలో కులమతాలకు అతీతంగా చేస్తున్నామన్నారు. ప్రజల నుంచి మంచి మద్దతు లభించింది అన్నారు. భవిష్యత్తులో ఈ కార్యక్రమం ను మరింత పెద్ద ఎత్తున చేస్తామన్నారు. కానీ ఈ సంవత్సరం లో మొదటి కార్తిక వనభోజనాలను మొదలుపెట్టడం నాకు చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ప్రతాప్ రెడ్డి, మద్దిలేటి రెడ్డి, అప్పారావు, లక్ష్మీపతి, టీ.భాస్కర్ రెడ్డి, అంకిరెడ్డి, మాధవ నాయుడు, కే. భాస్కర్ రెడ్డి, నారాయణరెడ్డి, శశి రెడ్డి, విజయ శేఖర్ రెడ్డి, అంకిరెడ్డి, బోరు నారాయణరెడ్డి, శివ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## దళితులపై దాడులు అరికట్టాలి




**(ప్రజా జ్యోతి న్యూస్) నవంబరు 05** కర్నూలు దళిత సంఘులు,న్యాయవాదులు, సెఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్ సంఘుల ఆధ్వర్యంలో కర్నూలు లో ఆందోళన చేశారు. దళితుడైన మధు కారు డ్రైవరుపై కర్నూలు అజంతా హెూటల్ యజమాని రామ్మోహనరావు చెప్పుతో దాడి చేసి కులం పేరుతో దూషించడం తీవ్రంగా ఖండిస్తున్నావమని సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు అన్వర్ తెలిపారు. ఈ ఘటనపై వెంటనే కేసు నమోదు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సేఫ్టీ డ్రైవర్ అసోసియేషన్ మరియు ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో కర్నూలు పాతబస్టాండ్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈసంఘటనపై భాదితుడికి న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామని న్యాయవాదులు సైతం తెలిపారు. కర్నాటక లో ఘటన చోటు చేసుకోవడంతో బళ్లారి లో కేసు నమోదు అయ్యిందని హెూటల్ యజమాని పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆందోళనలు చేస్తామని వారు హెచ్చరించారు.

## రాచమల్లు ఆధ్వర్యంలో ప్రొద్దుటూరులో 2వ రోజు మొదలైన రిలే నిరాహార దీక్ష



**నవంబర్ 6 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు మునిసిపాలిటి ఎగ్జిబిషన్ కు సంబంధించి తెలుగుదేశం పార్టీ కి చెందిన గుత్తేదారుడు సుమారు 1 కోటి రూపాయలు ఎగవేసిన నేపథ్యంలో, తిరిగి ఆ డబ్బును మునిసిపల్ ఖజానాకు చెల్లించేవరకు చేస్తున్న దీక్షల్లో భాగంగా ఇవాళ మునిసిపల్ వైస్ ఛైర్మెన్ చింతకుంట ఖాజా మొహిద్దీన్ ఆధ్వర్యంలో 2వ రోజు రిలే నిరాహార దీక్షను ప్రారంభించడం జరిగింది. ఆయనతోపాటు ఈ దీక్షలో 28వ వార్డు కౌన్సిలర్ పాతకోట ముని వంశీధర్ రెడ్డి, జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు మోడెమ్ సందీప్ ఉన్నారు. ఈ దీక్షకు సంఘీభావంగా పాల్గొన్న వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి, జడ్పీటీసి జీరెడ్డి అంజనా దేవీ, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ మల్లెల రాజరామ్ రెడ్డి, అలాగే వై.యస్.ఆర్.సి.పి కి చెందిన పలువురు కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిఎంకు వినతిపత్రం సమర్పించిన ఎస్ఎఫ్ఐ నాయకులు.



**ఆళ్లగడ్డ నవంబర్ 06 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ లోని పలు విద్యాసంస్థల్లో చదువుకుంటున్న హైస్కూల్ విద్యార్థులు ప్రతిరోజు ఆలమూరు గ్రామం నుండి ఆళ్లగడ్డకు స్కూలుకు వచ్చి పోవుటకు ఆర్టీసీ బస్సు లేకపోవడం వల్ల విద్యార్థులు అందరూ చాలా ఇబ్బందులు అవస్థలు పడుతున్నారని, అందుకోసం ఆళ్లగడ్డ ఆర్టీసీ డిపో మేనేజర్ విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రతిరోజు ఆలమూరు నుండి ఆళ్లగడ్డ కు విద్యార్థి బస్సును నడపాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు లతీఫ్ మరియు విద్యార్థులందరూ కలసి ఆర్టీసీ డిపో మేనేజర్ గారికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో వారు స్పందిస్తూ శు క్రవారం నుండే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో విద్యార్థి బస్సును నడుపుతామని అధికారులు హామీ ఇచ్చారు. అందుకు ఎస్ఎఫ్ఐ నాయకులు లతీఫ్, అరీషద్, సమీర్, విగ్నేష్, విద్యార్థులు మధు, మోహన్, అసిఫ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొనీ ఆర్టీసీ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఐదు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ను అందజేస్తున్న ఎమ్మెల్యే అఖిలప్రియ



**ఆళ్లగడ్డ నవంబర్ 06 ప్రజా జ్యోతి న్యూస్** సిరివెళ్ల గ్రామానికి చెందిన అత్తర్ గౌస్ మొద్దిన్ కుమారుడు అత్తర్ అస్లాం గత కొద్ది రోజుల క్రితం నంద్యాలలో బైక్ యాక్సిడెంట్ లో మృతి చెందడం జరిగింది, టిడిపి సభ్యత్వ నమోదు ఉండడడం వలన, టిడిపి పార్టీ నుంచి ప్రమాద బీమా తరుపున ఇన్సూరెన్స్ 5,00,000 లక్షల రూపాయల చెక్ మంజూరు కావడం జరిగింది, ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ 5 లక్షల రూపాయల చెక్కును అందించడం జరిగింది. కుటుంబ సభ్యులు సీఎం చంద్రబాబు నాయుడు కి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాయచోటి అభివృద్ధి చరిత్రలో స్వర్ణాక్షరాలు రాసిన గడికోట శ్రీకాంత్ రెడ్డి

**అభివృద్ధి అంటే మాటలకాదు చేతల్లో చూపించిన నాయకుడు శ్రీకాంత్ రెడ్డి**
**రాయచోటి అభివృద్ధి అనే పదం వినిపించినప్పుడు గుర్తుకు వచ్చే పేరు ు గడికోట శ్రీకాంత్ రెడ్డి**
**మీడియా సమావేశంలో సిబ్యాల విజయ భాస్కర్**



**రాయచోటి నవంబర్ 06 ప్రజా జ్యోతి** రాయచోటి పట్టణం ఈరోజు చూస్తున్న రూపు, రోడ్లు, కార్యాలయాలు, ప్రజాసదుపాయాల వెనుక ఉన్న పేరు గడికోట శ్రీకాంత్ రెడ్డి అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయ భాస్కర్ స్పష్టం చేశారు. అభివృద్ధి గురించి మాట్లాడే వాళ్లు చాలామంది ఉంటారు.కానీ అభివృద్ధిని చేతల్లో చూపించిన నాయకుడు శ్రీకాంత్ రెడ్డి గారే అన్నారు. రాయచోటి అభివృద్ధి శ్రీకాంత్ రెడ్డి హయాం లోనే ప్రజల జీవితాలను మార్చిన అభివృద్ధి జాబితా రూ.2.50 కోట్లతో ఆర్టిసి బస్టాండ్ విస్తరణ, రూ.23 కోట్లతో వంద పడకల ఆసుపత్రి అభివృద్ధి పనులు, రూ.1.33 కోట్ల నిధులతో ట్రాఫిక్ పోలీసు స్టేషన్ భవన నిర్మాణాలు, రూ 2.30 కోట్ల నిధులతో టిటిడి కల్యాణ మండపం, రూ.1కోటి నిధులతో వైఎస్ఆర్ రైతు బజార్, రూ 1.08 కోట్ల నిధులతో రాయచోటి ఎంపిడిఓ కార్యాలయ భవనాలు, స్టేట్ గెస్ట్ హౌస్, రూ 98 లక్షలుతో డి.ఎస్పీ కార్యాలయం, రూ.2.40 కోట్లతో మున్సిపల్ సభాభావనం, 4 పట్టణ ఆరోగ్య కేంద్రాల భవన నిర్మాణాలు, పట్టణంలో రహదారుల విస్తరణ, డైట్ హాస్టల్ ప్రాంగణంలో రూ 73 లక్షల నిదులుతో మున్సిపల్ పార్క్ నిర్మాణపు పనులు తదితర అభివృద్ధి పనులు, అదనపు త్రాగునీటి పథకాలు ఏర్పాటు, మున్సిపాలిటీని గ్రేడ్ 1 నుంచి స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేయించడం జరిగిందన్నారు. రూ 16 కోట్లతో పట్టణంలోని ఠాణా నుంచి చెన్నముక్కపల్లె వరకు రహదారి విస్తరణ సుందరీకరణ ,రూ 4.15 కోట్లతో ఎస్ ఎన్ కాలనీ నుంచి గుణ్ణికుంట్ల రింగ్ రోడ్డు వరకు రహదారి సుందరీకరణ పనులను,కోట్లాది రూపాయల వ్యయంతో పట్టణంలో రహదారుల నిర్మాణాలకు శ్రీకాంత్ రెడ్డి చేసిన కృషి ఆమోఘమన్నారు. కలెక్టరేట్ కు ఎదురుగా 102 అడుగుల జాతీయ జెండా, పట్టణంలోని నాలుగు వరుసల జాతీయ రహదారిలో మహాత్మాగాంధీ, డా బి ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, అబ్దుల్ కలాం జాతీయ నాయకుల విగ్రహాల ఏర్పాటు, నాలుగు వరుసల జాతీయ రహదారిపై ఎల్ఈడి స్ట్రీట్ లైట్ల ఏర్పాటుతో పట్టణానికి నూతన శోభను తేవడంలో శ్రీకాంత్ రెడ్డి కృషి ఎనలేనిదని చెప్పవచ్చునన్నారు. క్రికెట్ స్టేడియం, నగరవనం ల పనులు దాదాపు పూర్తయ్యా యన్నారు. శిల్పారామం పనులను శ్రీకాంత్ రెడ్డి మంజూరు చేయించి ప్రారంబింప చేశారన్నారు. పేదలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు రాయచోటి నియోజక వర్గ వ్యాప్తంగా 20 వేలకు పైగా పక్కా గృహాలు మంజూరు, 95 జగనన్న కాలనీలను మంజూరు చేయించడం, పట్టణ ప్రజల కోసం నారాయణరెడ్డిగారిపల్లె జగనన్న కాలనీలో 6 వేలకు పైగా పక్కా గృహాల మంజూరుతో పాటు కోట్లాది రూపాయలతో మౌలిక వసతుల కల్పనలో శ్రీకాంత్ రెడ్డి కృషిని ప్రజలు మరువలేకున్నారన్నారు.

**జిల్లా కేంద్ర స్థాయికి చేరిన పట్టణం ు ప్రజల గర్వకారణం**

వంద ఏళ్లకు కూడా రాయచోటి జిల్లా కేంద్రం అవుతుందో లేదోనన్న పరిస్థితులుండే నేపథ్యంలో అప్పటి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కృషితో జిల్లా ఏర్పాటు అయిందన్నారు. జిల్లా కేంద్రమైన రాయచోటి అభివృద్ధిలో ఎటువంటి రాగద్వేషాలకు లోను కాకుండా అభివృద్దే ధ్యేయంగా పనిచేసిన ఘనతను శ్రీకాంత్ రెడ్డి దక్కించుకున్నారన్నారు.భూ అక్రమణలు, అవినీతి, రౌడీ యిజానికి తావులేకుండా ప్రశాంతమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేసారన్నారు. అభివృద్ధి అనేది నేటి కోసం కాకుండా రేపటి తరాలకు కూడా మంచి ఫలాలను అందివ్వాలన్న ధ్యేయంగా శ్రీకాంత్ రెడ్డి పని చేశారన్నారు. జిల్లా కేంద్రం అయినప్పుడు నుంచి రాయచోటి పట్టణం నలువైపులా శరవేగంగా అభివృద్ధి చెందుతోందని, మార్కెటింగ్, హెూటళ్లు, వివిధ వ్యాపారాలు, రవాణా పెరగడం, పలు షాపింగ్ మాల్స్ ఏర్పాటు తో యువతకు ఉపాధి అవకాశాలు కలుగుచున్నాయంటే ఇందుకు శ్రీకాంత్ రెడ్డి కృషి ఎంతో ఉందని ప్రజలు గుర్తుకు చేసుకుంటున్నారన్నారు

**రాయచోటిని విద్యా హబ్ గా తీర్చిదిద్దిన ఘనత శ్రీకాంత్ రెడ్డిదే..**

రాయచోటి నియోజకవర్గ పరిధిలో 6 కస్తూర్బా పాఠశాలలు ,5 మోడల్ స్కూల్స్ లలో వేల మందికి ఉచితంగా విద్య అందుతోందంటే అప్పటి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ముందుచూపే. రాయచోటి పట్టణంలో పాలిటెక్నిక్ కళాశాల,మహిళా డిగ్రీ కళాశాలలను శ్రీకాంత్ రెడ్డి మంజూరు చేయించారు. రాయచోటి పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్ లో ఆడపిల్లలకు 3 వ తరగతి నుంచి డిగ్రీ వరకు విద్యాసంస్థలును ఒకే ప్రాంగణంలో ఉండేలా శ్రీకాంత్ రెడ్డి చేసిన కృషి ఎనలేనిది.పిజి కేంద్రం ఆపై యూనివర్సిటీ ఏర్పాటుకొరకు 80 ఎకరాల ప్రభుత్వ భూములను, కేంద్రీయ విద్యాలయనికి 5 ఎకరాల భూములను సేకరింపచేశారు. రాయచోటిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అదనపు కోర్సులు, మౌలిక వసతులు కల్పించి బలోపేతం చేసిన ఘనత ఆయనకు దక్కుతుంది.రాయచోటిని విద్యాహబ్ గా తీర్చిదిద్దడంలో మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కృషి ఎనలేనిదన్నారు. కూటమి నేతల విమర్శలకు ప్రజల సమాధానం అభివృద్ధే సాక్ష్యం కూటమి నేతలు రాయచోటిలో అభివృద్ధి జరగలేదని విమర్శించడం ప్రజల ఆలోచనలకు విరుద్ధమని సిబ్యాల విజయభాస్కర్ పేర్కొన్నారు. రాయచోటి వీధుల్లో తిరిగితేనే అభివృద్ధి ఎలా జరిగిందో తెలుస్తుందని, మాటలతో కాదు, పనులతో మాట్లాడిన నాయకుడు శ్రీకాంత్ రెడ్డి గారు అని గట్టిగా హెచ్చరించారు. భవిష్యత్ దిశ ు రాయచోటి ప్రజల ఆకాంక్ష గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు రాయచోటికి మరింత అభివృద్ధి పనులు తీసుకువచ్చి, జిల్లా కేంద్రంగా నిలబెట్టి,రాయచోటి బిడ్డగా ప్రజల రుణం తీర్చుకోవాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శివయ్య. రాష్ట్ర రెడ్డి యూనియన్ కార్యదర్శి రేపల్లె సంజీవయ్య. వైఎస్ఆర్సిపి నాయకులు శివశంకర్ యాదవ్. పలువురు పాల్గొన్నారు.

# మాలేపాటి కుటుంబానికి అండగా ఉంటాం







**రాజకీయంగా ఎదిగేందుకు వెన్నుదన్నుగా నిలుస్తాం**
**రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖల మంత్రి నారా లోకేష్**

**దగదర్తి, నవంబర్ 6 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** మాలేపాటి సుబ్బానాయుడు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని, ఆ కుటుంబం రాజకీయంగా కూడా ఎదిగేందుకు వెన్నుదన్నుగా నిలుస్తామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. గురువారం ఉదయం దగదర్తిలోని మాలేపాటి సుబ్బానాయుడు నివాసానికి విచ్చేసిన మంత్రి నారా లోకేష్ కుటుంబసభ్యులను పరామర్శించారు. భార్య మాలేపాటి భవాని, కుమారుడు లోకేష్, ఇతర కుటుంబసభ్యులను ఓదార్చారు. అన్నివిధాల తోడుగా ఉంటామని ధైర్యం చెప్పారు. మాలేపాటి సుబ్బానాయుడు, మాలేపాటి భానుచందర్ నాయుడు చిత్రపటాలకు మంత్రి నారా లోకేష్, జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ పాత్రికేయులతో మాట్లాడుతూ మాలేపాటి సుబ్బానాయుడు, భానుచందర్ వంటి గట్టి కార్యకర్తలను కోల్పోవడం బాధాకారమన్నారు. మండలపార్టీ అధ్యక్షుడుగా, రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్గా, నియోజకవర్గ ఇన్చార్జిగా మాలేపాటి సుబ్బానాయుడు పార్టీ పట్ల నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేశారన్నారు. తాను రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుండి సుబ్బానాయుడుతో మంచి పరిచయం ఉందన్న లోకేష్, కేబినెట్ మీటింగ్ అయిన వెంటనే సుబ్బానాయుడు అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకుని, ఆసుపత్రికి వెళ్లి పరామర్శించానని, మంచి వైద్యం అందించాలని వైద్యులకు సూచించినట్లు చెప్పారు. దురదృష్టవశాత్తు సుబ్బానాయుడు మృతి చెందడం బాధాకరమని, పార్టీకి తీరనిలోటుగా లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బలమైన నాయకుడిని కోల్పోయామన్నారు. యువగళం పాదయాత్రలో తనతో పాటు ఐదు రోజులు దగ్గరుండి ముందుకు నడిచాడని చెప్పారు. కార్యకర్తలకు టిడిపి ఎప్పుడూ అండగా ఉంటుందని లోకేష్ గుర్తుచేశారు. కార్యకర్తలకు సంక్షేమ నిధి ఏర్పాటు చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. 135 కోట్ల రూపాయలు కార్యకర్తల సంక్షేమానికి నిధి ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మాలేపాటి కుటుంబానికి అండగా మాత్రమే కాదు, రాజకీయంగా పైకి తీసుకొచ్చేందుకు వ్యక్తిగతంగా తోడుగా వుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి, బీద మస్తాన్రావు, ఎమ్మెల్సీలు బల్లి కల్యాణ్చక్రవర్తి, భూమిరెడ్డి రాంగోపాల్రెడ్డి, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, కాకర్ల సురేష్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి పై తీవ్ర విమర్శలు చేసిన ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే

**నవంబర్ 6 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి పై మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. జగన్, భారతమ్మలు కలిసి వివేకానంద రెడ్డిని హత్య చేశారని మాట్లాడతావా జగన్ బారతమ్మ జైలుకు పోతారు అనడం ఏమిటి.భారతమ్మ పేరుతో మాట్లాడితే తస్మాత్ జాగ్రత్త! హత్యా రాజకీయలు చేసిన ఆదినారాయణ రెడ్డి కుటుంబమే జైలుకు పోలేదు! జగన్ కుటుంబం పోతుందా.భారతమ్మను సంస్కార హీనంగా మాట్లాడటం సబబు కాదు. ఆదినారాయణ రెడ్డి కి రాజశేఖరరెడ్డి సహాయం చేస్తే ఎమ్మెల్యేగా అయ్యాడు. పుట్టుకతోనే బారతమ్మ ధనవంతురాలు ,వాళ్ల నాన్న డాక్టరు, మామ ముఖ్యమంత్రి. ఆమెకు బంగారు అవసరం లేదు ఆమె నిలువెత్తు బంగారం,ఆమె వ్యక్తిత్వం బంగారం. భారతీయ జనతా పార్టీకి పొత్తు లేకుండా ఒక్క సీటుకుడా రాదు. ఢిల్లీలోని ఎర్రకోటను ఢీ కొట్టి ఎన్నికల్లో గెలిచిన ఘనత జగన్మోహన్ రెడ్డిది. అలాంటి నాయకున్ని వెంటాడి వేతడతారా,జగన్ దెబ్బతిన్న సింహం. 2029 లో ఆయన పంజా విసురుతాడు, అప్పుడు వేటాడండి అని తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం శ్రీ బావ సార క్షత్రియ కళ్యాణ మండపం.


పామిడి నందు ఈన దినంఆదివారం



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లిబెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి. లి వారు ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లైన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మరియు ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు మరియు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రఘువీర్ మరియు లైన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు .బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి కంటి వైద్య నిపుణులు కంటి చూపు మందగించిన వారిని పరీక్షించి అవసరమైతే అన్ని రకాల లికంటి ఆపరేషన్లకు లిఉచితముగా ఆపరేషన్లు చేస్తారు .శంకర కంటి ఆసుపత్రి వారు ప్రత్యేక బస్సుల్లో బెంగళూరుకు తీసుకెళ్లి ఆపరేషన్లు అనంతరం తిరిగి గమ్యస్థానాలకు చేరుస్తారని లైన్స్ క్లబ్ సభ్యులు తెలియజేశారు కంటి వైద్య శిబిరానికి హాజరయ్యే వారు రెండు ఆధార్ కార్డు జిరాక్స్ రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు తీసుకొని రావాలని తెలియజేశారు .ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని పామిడి మండల ప్రజలు మరియు పామిడి చుట్టూ ప్రక్కల ఉన్నటువంటి మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నల్లపాటి తిరుపత నాయుడు మరియు రఘువీర్ కోరారు.

## సంతకాల సేకరణలో ప్రొద్దుటూరు మొదటి స్థానం

**ప్రొద్దుటూరు కాంగ్రెస్ చైతన్యానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు.**
**పార్టీ కార్యకర్తల కృషి, ప్రజల విశ్వాసానికి ఇది నిదర్శనం – ఇర్ఫాన్ భాషా**



**నవంబర్ 6 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా ను అభినందించిన ఏపీసీసీ చీఫ్ వై ఎస్ షర్మిల అలాగే డీసీసీ ప్రెసిడెంట్ ఎన్ డి విజయజ్యోతి. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరులో గత నెల రోజులుగా నిర్వహించిన “ఓటు దొంగ గద్దె దిగు” అవగాహన యాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ప్రొద్దుటూరు కాంగ్రెస్ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాషా నేతృత్వంలో నియోజకవర్గ స్తాయిలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయిలో ప్రొద్దుటూరు రాష్ట్రంలోనే మొదటి స్థానంలో, అలాగే జిల్లాల వారీగా కడప జిల్లా ప్రథమ స్థానంలో నిలవడం పార్టీ కార్యకర్తల కృషికి నిదర్శనం అని ఇర్ఫాన్ భాషా పేర్కొన్నారు. విజయవాడలో, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ని ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాషా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా, ప్రజాస్వామ్య అవగాహన కార్యక్రమం విజయవంతమైన విధానం, ప్రజలలో ఏర్పడిన చైతన్యం, పార్టీ బలోపేతం దిశగా చేపట్టబోయే తదుపరి చర్యలపై వివరాలు షర్మిలకి సమర్పించారు. తదుపరి ప్రొద్దుటూరు నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి లోపాలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై సవివరంగా చర్చించారు. ప్రజల ఆవేదనలకు న్యాయం చేయడం, స్థానిక సమస్యలను పరిష్కరించడం తమ ప్రధాన లక్ష్యమని ఇర్ఫాన్ భాషా ఈ సందర్భంగా తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణే దేశ రక్షణభగత్‌సింగ్ కలలు కన్న సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ విలువల పరిరక్షణే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని ఇర్ఫాన్ భాషా స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ, వైఎస్ షర్మిల పిలుపు మేరకు ప్రజాస్వామ్య పరిరక్షణ కార్యక్రమాలు కొనసాగుతాయని, ప్రజల స్వరం వినిపించే రాజకీయ వాతావరణం ఏర్పడే వరకు పోరాటం ఆగదని ఇర్ఫాన్ భాషా తెలిపారు.

## ఆళ్లగడ్డ లో ఈ నెల 15న జాబ్ మేళా కార్యక్రమం




**ఆళ్లగడ్డ నవంబర్ 06 ప్రజా జ్యోతి న్యూస్** ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ తరుపున, ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ దంపతులు మరియు టీడీపీ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ ఆళ్లగడ్డలోని కెవి సుబ్బారెడ్డి కాలేజ్ నందు 10 కంపెనీలతో 800 జాబ్స్ తో జాబ్ మేళా నిర్వహించనున్నారు, కావున ఆళ్లగడ్డ తాలూకా నిరుద్యోగ యువతీ యువకులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలియజేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేస్తున్న ఎమ్మెల్యే అఖిలప్రియ



**ఆళ్లగడ్డ నవంబర్ 06 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ తాలూకా బాధిత 79 మంది కుటుంబాలకు 54,14,611/- వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అందజేయడం జరిగింది. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తీసుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కి సీఎం నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత

**జి.కొండూరు:(అక్టోబర్ 06 ప్రజా జ్యోతి** ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ గురువారం మైలవరం నియోజకవర్గం పరిధిలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని కేతనకొండ గ్రామానికి చెందిన పులి సంజీవరావు కుమారుడు సంపత్ బెనర్జీ వివాహ మహోత్సవం కంచికచర్లలో గురువారం జరిగింది. ఈ వివాహ వేడుకల్లో పాల్గొన్న మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు నూతన వధూవరులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పాత వెంకటేశ్వర థియేటర్ వద్ద ఉన్న అనుమోలు కన్వెన్షన్ హాల్ వద్ద డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్ (ఎన్టీటీపీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఎమ్మెల్యే వసంత సందర్శించారు.ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని, వైద్యులను వివిధ పరీక్షల గురించి వాకబు చేశారు.అలాగే ఆరోగ్యమే మహాభాగ్యం అని, ప్రతిఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే వసంత పేర్కొన్నారు. శిబిరానికి వచ్చిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. అనంతరం పేదల ఆర్థికస్థితిని మెరుగు పర్చడమే పి-4 కార్యక్రమ ప్రధాన లక్ష్యమని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. పి-4 కార్యక్రమంలో భాగంగా మైలవరం జ్యుయలరీ షాప్స్ ఆధ్వర్యంలో మేడసాని కిషోర్ సౌజన్యంతో కొండపల్లిలో 10 కుటుంబాలకు రూ.80 వేల విలువైన సామాగ్రి, నగదును ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ దార్శనికులు సీఎం చంద్రబాబు ఆలోచనలో నుంచి పి-4 ఉద్భవించింద న్నారు. సంపద కలిగిన కుటుంబాలు అట్టడుగున ఉన్న కుటుంబాలకు అండగా నిలబడటమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమన్నారు. పేదల సాధికారత కోసం చేపడుతున్న ఈ కార్యక్రమంలో ఉన్నత కుటుంబాల వారంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. పేద కుటుంబాలను ఆదుకున్న దాతలను అభినందించారు.అలాగే బాడిశ వారి నూతన వస్త్ర బహుకరణలో మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని టీడీపీ కుటుంబ సభ్యులు బాడిశ నాగరాజు - శివరాధల కుమారుడు చిన్నారి తులసిరామ్ నూతన వస్త్ర బహుకరణ వేడుకలు గురువారం కొండపల్లిలో జరిగాయి. ఈ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ చిన్నారిని, ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.అలాగే నూతన వస్త్ర బహుకరణలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని టీడీపీ కుటుంబ సభ్యులు పోలగంగు రాణి, రత్నవేణుల కుమార్తె నందిని నూతన వస్త్ర బహుకరణ వేడుకలు గురువారం కొండపల్లిలో జరిగాయి. ఈ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ చిన్నారిని, ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జి.కొండూరు మండలంలోని



చెవుటూరు గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, నాగార్జున సాగర్ కాలువ డీసీ చైర్మన్ ఉమ్మడి వెంకటస్వామి మాతృమూర్తి రమణమ్మ(85) ఇటీవల మృతి చెందారు. నేడు చెవుటూరులో ఆమె సంస్మరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళి అర్పించారు. ఆమె పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. ఉమ్మడి వెంకటస్వామిని, కుటుంబ సభ్యులను పరామర్శించారు .ఈ కార్యక్రమాల్లో ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి

– ప్రజా సంఘాలు

**నవంబర్ 6 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** మొంత తుపాను వలన పంటలు దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలి. దెబ్బతిన్న పంటల నమోదు గడువును పొడగించాలి. పంటలు దెబ్బతిన్న రైతులకు రబీ సీజన్ కు కావలసిన విత్తనములు, ఎరువులు, పురుగుమందులను 90 శాతం సబ్సిడీతో ఇవ్వాలి. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం( ఏఐకేఎస్), భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) మైదుకూరు సమితి. రైతు సంఘం, సిపిఐ నాయకులు మొంథా తుఫాను వలన పంటలు దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలని మైదుకూరు మండల తహసిల్దారు రాజా సింహ నరేంద్ర కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. శ్రీరాములు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్ లు మాట్లాడుతూ జిల్లాలో నెల రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఉల్లి పంట పూర్తిగా దెబ్బ తినడం జరిగిందని, మైదుకూరు మండలంలో కూడా ఉల్లి వేసిన రైతులు పూర్తిగా నష్టపోయారని ఉల్లి రైతులకు ఒక హెక్టారుకు 50 వేల రూపాయల నష్టపరిహారం ఇస్తామని ప్రభుత్వం ప్రకటన చేసి కడప జిల్లాలో పండించిన ఉల్లి పంట ఎక్స్పోర్టు రకం పేరుతో నష్ట పరిహారం ఇవ్వకపోవడం దుర్మార్గకరమని, ఒకప్పుడు కడప జిల్లాలో చిన్న బళ్ళారి రకం ఉల్లిగడ్డలను పెద్ద స్థాయిలో పండించేవారని 5 -6 సంవత్సర ములుగా చిన్న బళ్ళారి రకానికి ఎక్స్పోర్ట్ అనుమతులు లేకపోవడం వలన పంట పండించిన రైతులు తీవ్రమైన నష్టాలకు గురై ఆ పంట పండించేవారు మైదుకూరు ప్రాంతంలో అయితేనేమి, జిల్లాలో ఇతర ప్రాంతాలలో కూడా చిన్న బళ్లారి రకం ఉల్లిగడ్డలను పండించేవారు చాలా తక్కువ అయ్యారని, కర్నూలు జిల్లాలో ఏ రకం అయితే పెద్ద బళ్ళారి ఉల్లి పంటను పండిస్తున్నారో ఆ రకం ఉల్లిగడ్డలనే కడప జిల్లాలో కూడా పండిస్తున్నప్పటికీ జిల్లా రైతుల పట్ల వివక్ష ఎందుకని అధికారుల నివేదికతో ముడిపెట్టి నష్టపరిహారం



ఇవ్వడం కుదరని ప్రభుత్వం వ్యవహరించడం అన్యాయమని తప్పుడు నివేదికలు ఇచ్చిన అధికారుల పైన చర్యలు తీసుకొని జిల్లాలో, మైదుకూరు ప్రాంతంలో ఉల్లి పండించిన రైతులందరికీ హెక్టారుకు 50 వేల రూపాయల నష్టపరిహారం అందించేందుకు జిల్లా అధికార యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టవలనని, మొంత తుఫాను వలన కురిసిన అధిక వర్షాలకు అన్ని రకాల పంటలు దెబ్బతిన్నాయని, బోర్ల కింద ముందుగా నాటు వేసిన కోతకు వచ్చిన వరి పైరు నేలకు పడిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు ఏర్పడ్డాయని, కేసీ . కెనాల్ పరిధిలో సాగు చేసిన వరి కూడా సుంకు రాలిపోయి పంట దిగుబడి గణనీయంగా తగ్గిపోయి రైతులు నష్టపోయే పరిస్థితిలో ఏర్పడ్డాయని, మొక్కజొన్న, టమోటా, పసుపు, మినుము, అరటి పంటలతోపాటు అన్ని రకాల పంటలు పూర్తిగా దెబ్బతినడం జరిగిందని , ప్రభుత్వం గత ప్రభుత్వం మాదిరిగా ఉచిత పంటల బీమా రైతులకు కట్టకపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు ఏర్పడ్డాయని, దెబ్బతిన్న పంటల నమోదు కు కూడా ఒక్కరోజు గడువు విధించి వ్యవసాయ అధికారులు నమోదు చేయాలని ప్రభుత్వం చెప్పడం చాలా దుర్మార్గకరమని, ఒక్క రోజులో దెబ్బతిన్న పంటలన్నింటినీ వ్యవసాయ అధికారులు ఎలా నమోదు చేస్తారో అర్థం కావడం లేదని, దెబ్బతిన్న పంటలన్నింటినీ వ్యవసాయ అధికారులు పరిశీలించి నమోదు చేయడానికి ఒక వారం గడువును పొడగించి నష్టపోయిన ప్రతి ఎకరానికి ఈ క్రాప్ తో సంబంధం లేకుండా నష్టపరిహారం అందించాలని, ప్రస్తుతం వ్యవసాయాన్ని పెద్ద సంఖ్యలో కౌలు రైతులే చేస్తున్నారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని, పంటలు నష్టపోయిన రైతులకు రబీ సీజన్ కు కావలసిన విత్తనములను, ఎరువులను, పురుగుమందులను 90శాతం సబ్సిడీతో ఇవ్వాలని లేనిపక్షంలో రైతు సంఘం, సిపిఐ రైతుల పక్షాన పోరాటాలకు సిద్ధమని హెచ్చరిస్తూ వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మైదుకూరు మండల సహాయ కార్యదర్శి ఎస్. బాలసుబ్బయ్య, రైతు సంఘం నాయకులు కొమ్మినేని లక్ష్మయ్య, కత్తి నాగిరెడ్డి, ఏఐఎస్ఎఫ్ నాయకులు పి. చేతన్, ఆర్. లక్ష్మణ్ , ఏఐటీయూసీ కరిముల్లా తదితరులు పాల్గొనడం జరిగింది.

# వైసీపీ కార్యకర్తలకు అన్యాయం జరిగితే సహించం

-కమలాపురం తహసిల్దార్ ను ప్రశ్నించిన వైసిపి రాష్ట్ర ఎస్ఈసి సభ్యుడు సత్య సాయినాథ్ శర్మ

**నవంబర్ 6 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** వైసిపి కార్యకర్తలకు అన్యాయం జరిగితే సహించేది లేదని వైసిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ అన్నారు. కమలాపురం మండలం చదిపిరాళ్లకు చెందిన వైసీపీ కార్యకర్త వెంకటేష్ భార్య సారమ్మ పేరుతో ఉన్న పట్టా భూమిని కమలాపురం తహసిల్దార్ మతలబు చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న సాయినాథ్ శర్మ గురువారం నాడు తహసిల్దారు కార్యాలానికి వెళ్లి ఆయనను గట్టిగా ప్రశ్నించారు.కమలాపురం రెవిన్యూ గ్రామానికి సంబంధించి జంగంపల్లి గ్రామం వద్ద టీ చదిపిరాళ్లకు చెందిన వెంకటేష్ భార్య సారమ్మకు 50 సెంట్ల పట్టా భూమి ఉంది .రెవిన్యూ రికార్డులు ప్రకారం పట్టా భూమిగా ఉన్నప్పటికీ కమలాపురం తహసిల్దార్ శివరామి రెడ్డి భూమి యజమానురాలు సారమ్మకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా సర్వేయర్ ద్వారా కొలత లేపించి సారమ్మ ప్రత్యర్థులకు అనుకూలంగా ఎండార్స్మెంటు ఇచ్చారు.తనకు జరిగిన అన్యాయంపై తహసీల్దారును సారమ్మ అనేకసార్లు అడిగినప్పటికీ సారమ్మ భర్త వెంకటేష్ వైసిపి కార్యకర్త కావడంతో రెవిన్యూ అధికారులు ఏమాత్రం స్పందించక పోవడం తో విషయాన్ని తెలుసుకున్న వైసీపీ రాష్ట్ర నాయకులు ఎస్ ఈ సి సభ్యుడు కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ గురువారం నాడు మధ్యాన్నం వైసీపీ కార్యకర్త వెంకటేష్ ను మరి కొందరు వైసీపీ కార్యకర్త లను తీసుకొని మండల తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి తహసీల్దారు శివరామిరెడ్డిని గట్టిగా నిలదీసి ప్రశ్నించడం వైసీపీ కార్యకర్తల్లో మనో బలాన్ని మాట్లాడడంతో తహసిల్దార్ ఎటువంటి సమాచారం ఇవ్వకుండా మాట దాట వేయడానికి ప్రయత్నించాడు .మాకు హక్కు కలిగిన పట్టాభూమిలో మాకు సమాచారం ఇవ్వకుండా కొలతలు ఎలా వేశారు అని అడిగిన ప్రశ్నకు తహసిల్దార్ నుంచి ఎటువంటి సమాధానం రాలేదు .అర్జీదారుడు తన అర్జీలో పేర్కొన్న సర్వే నెంబర్లు కాకుండా ఇతర సర్వే నంబర్లు కూడా కొలత వేసి ఎండార్స్మెంట్ ఇవ్వడం వెనుక ఉన్న అంతర్యం ఏమిటో తమకు తెలియాలని తహసిల్దారును పట్టు పట్టడంతో తాను రెండు రోజుల్లో పూర్తి సమాచారం ఇస్తానని



పేర్కొన్నారు. .గతంలో పనిచేసిన తహసిల్దార్ ఇచ్చిన నివేదిక పరిగణ లోకి తీసుకోకుండా ప్రస్తుత తహసీల్దార్ తమ విన్నపాన్ని కూడా పట్టించుకోకుండా ఉండడం ఎంతవరకు సమంజసమన్నారు. అలాగే తమ సర్వే నెంబర్లను తమకు తెలియకుండా సర్వే చేయడం లో ఉన్న మతలబు ఏమిటో తమకు తెలియాలన్నారు..సర్వే రిపోర్టు నివేదిక తమకు చూపించాలని సాయినాథ్ శర్మ తహసిల్దార్ ను గట్టిగా పట్టు పట్టారు.తనకు రెండు రోజులు సమయం ఇవ్వాలని ఆ మేరకు ప్రస్తుతం జరిగిన పొరపాటు ను పరిలీలించి తగిన చర్య తీసుకుంటానన్నారు. సాయినాథ్ శర్మ వెంట మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైదుకూరు అభివృద్ధే తన లక్ష్యం

– ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

**నవంబర్ 6 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** మైదుకూరు పురపాలికను అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్ది రాష్ట్రంలోని ప్రథమంగా నిలుపుతామని శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. గురువారం మైదుకూరు పురపాలక సమావేశాన్ని పురపాలిక అధ్యక్షుడు మాచనూరు చంద్ర అధ్యక్షతననిర్వహించారు .ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి లోటు బడ్జెట్ గా ఉన్నప్పటికీ, ఎక్కువ నిధులను మైదుకూరు మున్సిపాలిటీకి తెప్పిస్తున్నామని తద్వారా మైదుకూరు పురపాలికను అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ప్రథమ పురపాలికగా నిలుపుతామన్నారు. పురపాలిక వీధులలో డ్రైనేజీ, వీధిలైట్లు,



తాగునీరు సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని, ప్రజల ఆకాంక్ష మేరకు తాను పనిచేస్తానన్నారు. అధికారులు కూడా విధులలో అలసత్వం వహించకుండా ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారం దిశగా కృషి చేయాలిఅని అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అనంతరం పురపాలిక అధ్యక్షుడు మాచనూర్ చంద్ర మాట్లాడుతూ అజెండాలో వార్డుల వారీగా సమానంగా చేపట్టిన అభివృద్ధి పనులపై కౌన్సిలర్లకు వివరించారు . తదనంతరం పురపాలికలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తో మాచనూరు చంద్ర చర్చించారు. కార్యక్రమంలో పురపాలక శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న ను కలసిన ఉరవకొండ నియోజకవర్గం విద్యార్థి విభాగం నాయకుడు సాకే పురుషోత్తం



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** తాడేపల్లిలో వైఎస్సార్సీపీ అధినేత గౌరవ మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి అన్న తో కలిసిరాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రణయ్ రెడ్డి సాకే పురుషోత్తం ఉరవకొండ నియోజకవర్గం లో ఎదుర్కొంటున్న పలు విద్యార్థు ల సమస్యలు తెలియచేయడం జరిగింది.

## మాజీ సైనికులు, మాజీ కోస్ట్ గార్డ్ సిబ్బంది మరియు వారి వితంతువుల పిల్లలకు ఉన్నత వృత్తి విద్య కోసం ఆర్థిక సహాయం అందించే ప్రధానమంత్రి స్కాలర్షిప్ పథకం ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల సూచించారు.



**నవంబర్ 6 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** గురువారం జిల్లా సైనిక సంక్షేమ అధికారి జి. హరికృష్ణ ఆధ్వర్యంలో జిల్లా సైనిక్ బోర్డు సభ్యులు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా సైనిక్ బోర్డు చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నత విద్య అభ్యసించే మాజీ సైనికుల పిల్లలకు ప్రధానమంత్రి స్కాలర్షిప్ పథకం లో భాగంగా బాలురకు నెలకు రూ. 2,500, బాలికలకు రూ.3,000 అందిస్తార న్నారు. ఇందులో నమోదు చేసుకునేందుకు వారికి అవగాహన కలిగించాలన్నారు. నవంబర్ 30 లోపు దరఖాస్తు చేసుకోవలసి ఉందన్నారు. అదేవిధంగా కేంద్రీయ సైనిక్ బోర్డు, రాష్ట్రీయ సైనిక్ బోర్డు ల ద్వారా అందించే సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఒక్క మాజీ సైనిక కుటుంబాలకు అందేవిధంగా చర్యలను తీసుకోవాలన్నారు. అలాగే జిల్లాలోని సీతారామపురానికి చెందిన జమ్మూ కాశ్మీర్ లోని లైన్ అఫ్ కంట్రోల్ లో మరణించిన మండ్ల ప్రసాద్ కి సంబంధించిన ఎక్స్ గ్రేషియా, వారి కుటుంబ సభ్యుల కారుణ్య నియామకం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను త్వరితగతిన అమలు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ను కలసిన వారిలో జిల్లా సైనిక్ బోర్డు సభ్యులు మాజీ వింగ్ కామాండర్ వల్లూరు శ్యాం ప్రసాద్, మాజీ హవాల్దార్ కారేటి కళాధర్, కార్యదర్శి మరియు జిల్లా సైనిక సంక్షేమ అధికారి హరికృష్ణ , మాజీ సైనిక అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గడ్డం రత్నయ్య, రమేష్ తదితరులు ఉన్నారు.

## త్రాగునీటి సమస్యను తీర్చిన కూటమి ప్రభుత్వం

హర్షం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు....



**ఎమ్మిగనూరు నవంబర్ 06 (ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని కడివెల్ల గ్రామపంచాయతీ లో జలజీవన్ మిషన్లో భాగంగా స్థానిక శాసనసభ్యులు బి.వి.జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు పంచాయతీ సెక్రటరీ శీను, నబి సాహెబ్ ఆధ్వర్యంలో ఎస్సీ (మాల) కాలనీకి తాగునీటి పైపు లైన్ కొరకు భూమి పూజ చేసిన గ్రామ టిడిపి నాయకులు ప్రారంభించారు. మా గ్రామంలో తాగునీటి ఎద్దడి తీర్చినందుకు ఎమ్మెల్యే కి గ్రామ టిడిపి నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ ప్రేమ్ కుమార్, గ్రామ నాయకులు ఎంపిటిసి హనుమంతు, గుంటప్ప, ఎర్రం హనుమంతు, జొల్ల హనుమంతు, రంగనాయకులు, గోపాల్, పెద్దయ్య, మేస్త్రి, కేశవులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ఇన్చార్జి రాజీవ్ రెడ్డిని సన్మానించిన గుడికల్ గ్రామస్తులు



**ఎమ్మిగనూరు నవంబర్ 06(ప్రజా జ్యోతి ):**మండల పరిధిలోని గుడికల్ గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు, వైసిపి నూతన ఇన్చార్జి రాజీవ్ రెడ్డిని గుడేకల్ గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు రాజీవ్ రెడ్డిని పూలమాలవేసి శాలువాతో సత్కరించారు, అనంతరం రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ మన అధినేత జగన్ ను 2029 లో ముఖ్యమంత్రి చేసుకోవడమే లక్ష్యంగా అధికార పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండ గట్టడిమే మన బాధ్యతని ఏ కార్యకర్త ఇబ్బందులకు గురైన మేము వెన్నంటే ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, మద్రి సూరి,మద్రి కర్ణ, హుసేని, శాంతిరాజు, కర్రెన్న, నాగరాజు, బుడ్డ మారెప్ప కుమారుడు శాంతి, రాజు,శాంతి, తేజ చిన్న, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అధికారులతో సమావేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అఖిలప్రియ



**ఆళ్లగడ్డ నవంబర్ 05 ప్రజా జ్యోతి న్యూస్** గత కొద్ది రోజులుగా జరుగు తున్న రోడ్ యాక్సిడెంట్లను ప్రభుత్వం వారు దృష్టిలో పెట్టుకొని, ప్రమాదాలను నియంత్రించడానికి రోడ్ సేఫ్టీ అనే కార్యక్రమాన్ని సంబంధిత, ఆర్టీవో, ఎన్ హెచ్ హైవే, ఎమ్మార్వో, ఎండిఓ, ఆర్టీసీ మరియు పంచాయతీరాజ్ అధికారులతో మీటింగ్ లో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొనడం జరిగింది. గత కొద్దిరోజుల నుండి యాక్సిడెంట్లు ఎక్కువ జరుగుతున్నాయి కనుక రోడ్లు అన్నీ సరిగా చూసుకోవాలని గుంతలు ఎక్కడ లేకుండా, టర్నింగ్ ల దగ్గర యూటర్న్ బోర్డులు, స్కూల్స్ దగ్గర గో స్లో బోర్డులు అన్నీ సరిగా చూసుకోవాలని ఎక్కడ ఏ సమస్యలు ఉన్నా కూడా నా దగ్గరికి తీసుకొని వస్తే సమస్యలను పరిష్కరించి యాక్సిడెంట్లు జరగకుండా నియంత్రించడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అధికారులకు తెలియజేశారు.

# ప్రత్యేక ఆదివాసీ జిల్లాగా ప్రకటించాలి.



**కుక్కునూరు,ప్రజా జ్యోతి, నవంబర్ 6:** ఆదివాసి సంక్షేమ పరిషత్ అలాగే ఆదివాసి విద్యార్థి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో పోలవరం నియోజకవర్గాన్ని ప్రత్యేక ఆదివాసీ జిల్లాగా ప్రకటించాలని కుక్కునూరులో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూరం సంజీవరావు మాట్లాడుతూ,పోలవరం నియోజకవర్గం లోని ఏజెన్సీ మండలాలను కలుపుతూ ప్రత్యేక ఆదివాసి జిల్లా చేయాలని ఆ జిల్లాకు పూరేం సింగరాజు దొర నామకరణం చేయాలని డిమాండ్ చేశారు. దేశ విభజన కాలం నుండి ఆదివాసి ప్రాంతం అన్ని రకాలుగా విభజించబడుతూ మైదాన ప్రాంతాల్లో కలుస్తూ ఉండటం వలన రాజ్యాంగం ద్వారా ఏజెన్సీ ప్రాంతాలకు కల్పించినటువంటి ప్రత్యేక చట్టాలు హక్కులు అందని ద్రాక్షగా ఉంటున్నాయని, మైదాన ప్రాంత వాసులు ఏజెన్సీ ప్రాంతంలోకి వలసలు రావడం వలన ఏజెన్సీ చట్టాలు రాయబడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ఎన్నికలకు ముందు మరొక ప్రత్యేక జిల్లా చేస్తావని నమ్మ బలిసిన చంద్రబాబు నాయుడు, అధికారంలోకి వచ్చిన తర్వాత ఉన్న అల్లూరి సీతారామరాజు జిల్లానీ కూడా లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. అల్లూరి సీతారామరాజు జిల్లాని యధావిధిగా కొనసాగించాలని, పోలవరం నియోజకవర్గం ప్రకటించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. పోలవరం నియోజకవర్గాన్ని ప్రత్యేక ఆదివాసి జిల్లాగా చేసేవరకు ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ ప్రసార కార్యదర్శి పోడియం వేణుగోపాల్ ఆదివాసి సంక్షేమ పరిషత్ ప్రధాన కార్యదర్శి మడకం చంద్రరావు ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు సరియం ప్రసాదరావు ప్రధాన కార్యదర్శి జెడ్డీ రఘుబాబు,సర్పంచులు మడకం వెంకటేశ్వరరావు రాజులు,కంటిపెల్లి రామక్రిష్ణ,బీటా శివలింగయ్య, కోవసి నాగర్జున,కేసరి అర్జున్ సోడ్ వెంకటేష్,శీలం రమేష్, పైదా బొర్రయ్య,సరియం యేసు,పెనుబల్లి నాగరాజు, ప్రసార కార్యదర్శి మాడివి ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు

# రాచమల్లూ అనవసర విమర్శలు మానుకో

– మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి




**నవంబర్ 6 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే వమల్లెల లింగారెడ్డి గురువారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా వుంటే కేవలం మాజీ ముఖ్యమంత్రి, పులివెందుల ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి తుఫానులను కూడా చంద్రబాబు సృష్టించారనే విధంగా మాట్లాడటం అవివేకమన్నారు. కేవలం చంద్రబాబు 18 నెలల పాలనలో 16 సార్లు వర్షాలు వచ్చాయని మాట్లాడారని, గతంలో వర్షాలు రానిపక్షంలో రాలేదని వ్యాఖ్యానించారని, ప్రపంచం అంతా వర్షాలు వచ్చాయని, అది చంద్రబాబు విపత్తా అని ప్రశ్నించారు. గతంలో జగన్ సీఎంగా వుండి తానే క్రాఫ్ లోన్ తానే చెల్లిస్తానని తెలిపి ఒకరికి కూడా పరిహారం రాకుండా చేశారని విమర్శించారు. చంద్రబాబు పాలనలో పులివెందుల లో అభివృద్ధి చేసిన డ్రిప్ ఇరిగేషన్ ను కూడా జగన్ పాలనలో అటకెక్కించారని విమర్శించారు. గత ప్రభుత్వంలో ఆరోగ్య శ్రీ, ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలు పెడితే తామే చెల్లించామన్నారు. ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అనవసర విమర్శలు మానుకోవాలని సూచించారు. పలుమార్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను, మంత్రి లోకేష్ ను అసభ్య పదజాలంతో విమర్శించారని గుర్తు చేశారు. ప్రస్తుతం టిడిపి ప్రభుత్వమని గుర్తుంచుకొని మాట్లాడాలన్నారు. కూటమి పాలనలో జగన్ మాయ రెడ్డి గా, రాచమల్లు రాచముల్లుగా మారారని విమర్శించారు. వారి మాటలు జనాలు నమ్మే స్థితిలో లేరని స్పష్టం చేశారు. భవిష్యత్తులో వారి పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశం లేదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కామిశెట్టి బాబు, షామీర్ బాష, టప్పా మహబూబ్ బాషా, రాము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## దీక్షా శిబిరం నుంచి మున్సిపల్ వైస్ చైర్మన్ ఖాజా పాత్రికేయుల సమావేశం




**నవంబర్ 6 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** వైస్ చైర్మన్ సి.ఎస్. ఖాజామోహిద్దీన్ గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద కోటి రూపాయల రిలే నిరాహార దీక్షా శిబిరం వద్ద ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ పేస్ కాలేజీ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మించారని టిడిపి నాయకులు ఆరోపించారని, మరి పట్టణంలో మిగిలినవి అన్నీ సక్రమంగా వున్నాయా అని ప్రశ్నించారు. టిడిపి కార్యాలయం, రిలయన్స్ మార్ట్ కూడా నిబంధనలను అతిక్రమించ లేదా అని ప్రశ్నించారు. అక్కడ సిసి రోడ్డు, అభివృద్ధి కోసం ఎంత వరకు తొలగిస్తారో నోటీసులు ఇచ్చి తొలగించాలని సూచించారు. మరో ముస్లిం సోదరునికి సహాయం చేయకపోయినా ఈ విధంగా ప్రవర్తించడం సరికాదని తెలిపారు. తాము కూరగాయలు మార్కెట్ తొలగించి తాత్కాలిక కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. రోడ్డు పైన వ్యాపారం చేసే వారు వారి ఇష్టానుసారముగా చేస్తున్నారన్నారు. కూరగాయల మార్కెట్ ప్రవేట్ ఆస్తి కాదని, గతంలో ముక్తియార్ కబేలా మార్కెట్ తొలగించునట్లు చేయలేదని వివరించారు. ఈ కార్యక్రమంలో 28వ వార్డు కౌన్సిలర్ పాతకోట ముని వంశీధర్ రెడ్డి , జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు మోడెమ్ సందీప్, వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



**గుంతకల్లు నవంబర్ 6 (ప్రజా జ్యోతి):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజకవర్గం వ్యాప్తంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు, గుంతకల్లు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం సమన్వయకర్త వై.వెంకటరామి రెడ్డి ఆదేశాలతో గురువారం గుంతకల్లు పట్టణము మరియు మండలాల్లో ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. గుంతకల్లు పట్టణం లోని వార్డులు మరియు గుంతకల్లు మండలం లోని గ్రామాలలో జరిగిన కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమంలో వార్డు,గ్రామ ప్రజలతో సంతకాల సేకరణ నిర్వహిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు.

## మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ఇకనైనా నిజానిజాలను తెలుసుకొని మాట్లాడాలి

– తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి




**నవంబర్ 6 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి గురువారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో మాట్లాడుతూ గతంలో తన తండ్రి, ప్రస్తుత ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి వద్ద వున్న రాచమల్లు కు తాను, ఎమ్మెల్యే ఎటువంటి వ్యక్తులమో తెలియదా అన్నారు. తాము ఏనాడైనా అసాంఘిక కార్యక్రమాలను ప్రోత్సహించామా? అని ప్రశ్నించారు. తనకు గతంలో ఎంతోమంది ఈ అసాంఘిక కార్యక్రమాల కోసం నగదు ఇస్తామన్నా ప్రలోభాలకు లొంగలేదని గుర్తు చేశారు. తాను మద్యం, జూదం, మాంసం ఎన్నటికి విక్రయించను, దాని ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆశించనన్నారు. ఎగ్జిబిషన్ బకాయిలు గత 10 సంవత్సరాల నుండి బకాయిలు వున్నాయన్నారు. 2019 లో 8 లక్షలు, 2021లో 7 లక్షలు, 2022 లో 32 లక్షలు, 2023 లో 6 లక్షలు బకాయిలు వున్నాయని వాటిని కూడా వసూలు చేయించే ప్రయత్నం కూడా చేయవచ్చు కదా! అన్నారు. ఇటీవల ఆన్లైన్ బెట్టింగ్ నిర్వాహకులు దొరికిన వారంతా వైసీపీ వారే అని, ఇంక ముఖ్యుల పాత్ర వుందని స్పష్టం చేశారు. ఇకనైనా మాజీ ఎమ్మెల్యే రాచమల్లు నిజానిజాలు తెలుసుకుని మాట్లాడాలని సూచించారు. తాము ఎప్పుడైనా అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించినా భవిష్యత్తులో రాచమల్లు నిరూపించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముక్తియార్, కౌన్సిలర్ జిలానీ బాష, మాజీ కౌన్సిలర్లు తలారి పుల్లయ్య, వద్ది బాలుడు, టిడిపి నాయకులు శంకర్, జనసేన నాయకులు జిలానీ బాష తదితరులు పాల్గొన్నారు.

## రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ లిమిటెడ్ ప్రాంతాన్ని పరిశీలించిన

– ఆర్డీఓ సాయి శ్రీ



**దువ్వూరు,నవంబర్ 06 ( ప్రజా జ్యోతి న్యూస్ )** దువ్వూరు మండలం పరిధిలో రాజుపాలెం రెవిన్యూ పొలాల్లో ఉన్న రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ లిమిటెడ్, పెట్రోల్ పంపు ఏర్పాటు కోసం ఆ ప్రాంతాన్ని గురువారం జమ్మల మడుగు ఆర్డీఓ సాయి శ్రీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంజీవ రెడ్డి, రిసర్వే ఉప తహసీల్దార్ కరీముల్లా,మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ జాన్సన్ మరియు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ కార్యక్రమానికి సిద్ధం కావాలి

ప్రధాన న్యాయమూర్తి గావాయి పై దాడికి నిరసనకుగాను ఎమ్మార్పీఎస్ నాయకులకు పిలుపు



**కర్నూలు నవంబరు 06 స్టాఫ్ రిపోర్టర్ ( ప్రజాజ్యోతి )** భారత అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై జరిగిన దాడి కీ నిరసనగా నవంబర్ ఒకటో తేదీన పద్మశ్రీ అవార్డు గ్రహీత, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ చేపట్టిన చలో హైదరాబాద్ విజయవంతం అయ్యిందని, అందరూ కలిసికట్టుగా చలో ఢిల్లీ కార్యక్రమానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ కళా మండలి రాష్ట్ర అధ్యక్షులు విజయ్ కోరారు. ఈరోజు కర్నూల్ నగరంలోని జిల్లా పరిషత్ ఆవరణంలో విలేకరుల తో మాట్లాడారు ఈ కార్యక్రమంలో కర్నూలు నగర అధ్యక్షురాలు మీసాల సుమలత, నాగరాజు, మధు, లక్ష్మన్న, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకంగా 37వ వార్డులో కోటి సంతకాల సేకరణ



**గుంతకల్లు నవంబర్ 6 (ప్రజా జ్యోతి):** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని 37 వ వార్డు మోదినాబాద్ వైకాపా ఇన్చార్జి పరశు రాముడు ఆధ్వర్యంలో గురువారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమం లో పోలింగ్ బూత్ జనరల్ సెక్రెటరీ ఆవుల సంజీవ కుమార్, వైకాపా సీనియర్ నాయకులు ఆటో బాబు, ఇస్సాకు,మహబూబ్ బాషా, మారన్న,ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## 2000 మంది భక్తులకు అల్పాహార ఏర్పాటు



**చాగలమర్రి నవంబర్ 06 ప్రజా జ్యోతి న్యూస్** టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నర్సింహులు ఆధ్వర్యంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా జ్వాలాతోరణం అనేది వెలిగించి తదనంతరం 2000 మంది భక్తులకు విస్తరణ కమిటీ మెంబర్లు మరియు దాతల సహకారంతో అల్పాహారాన్ని అందించడం జరిగింది.

## అవినీతి అధికారుల భరతం పడతాం..

ఏసీబీ డీఎస్పీ సోమన్న



**ఆళ్లగడ్డ నవంబర్ 06 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో గురువారం కూడా వరుసగా అవినీతి నిరోధక శాఖ అధికారులు సోదాలు చేపట్టారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో తవ్వే కొద్ది అవినీతి లీలలు బయటపడడంతో ఏసీబీ డీఎస్పీ సోమన్న మీడియాతో మాట్లాడుతూ .. సోదాలు మరిన్ని రోజులపాటు కొనసాగుతాయని స్పష్టం చేశారు. 100 రూ. విలువైన నాన్ జ్యుడీషియల్ స్టాంపులు 103 రికార్డులలో పొందు పరచలేదని గుర్తించడం జరిగిందన్నారు. అలాగే సీనియర్ అసిస్టెంట్ డాక్యుమెంట్ రైటర్ల ద్వారా గూగుల్ పే ద్వారా కొంత మొత్తాన్ని చేయించుకున్నట్లు వెలుగు చూడడం జరిగిందన్నారు. చుక్కల భూములు, ప్రభుత్వ భూములు సైతం తప్పుడు సర్వే నంబర్లతో రిజిస్ట్రేషన్లు జరిగినట్లు తమ తనిఖీలలో గుర్తించడం జరిగిందని డీఎస్పీ సోమన్న స్పష్టం చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మరింత లోతుగా వెళ్లి దర్యాప్తు చేపట్టడం జరుగుతుందని.. అవినీతి అధికారుల భారతం పడతామని డీఎస్పీ సోమన్న వివరించారు.

# ప్రమాదవశాత్తు మరణించిన యువకుని కుటుంబానికి అండగా నిలిచిన మానవతా మూర్తులు



**వెల్దుర్తి నవంబరు 06 ప్రతినిధి (ప్రజా జ్యోతి)** నర్సాపురం గ్రామానికి చెందిన మధు ఇరవై ఒక్క సంవత్సరాల యువకుడు,ఆయన తండ్రి పెద్ద మాధవస్వామి,హైషుగర్ పేషంట్ అతని కాలు గాయపడి షుగర్ తో మానకుండా చాలా బలహీన పడిపోయింది.అమ్మ కృష్ణవేణి వ్యవసాయ కూలీ,మధు అక్క మాదేవి ని మునగాలపాడు గ్రామంలోని ఒక వ్యక్తి ఇచ్చి వివాహం చేశారు ఆ వ్యక్తి కూడా వ్యసనపరుడు వారి అక్కను అనేక విధాలుగా శారీరకంగా, మానసికంగా వేధించి కేవలం మూడు నెలలు కూడా కాపురం చేయకుండా నే వదిలి వేయడం జరిగింది,దిక్కుతోచని ఆమె కూడా నరసాపురం పుట్టింటికి చేరి తల్లిదండ్రులు మరియు మధు వద్దే ఉంటోంది.తన కుటుంబాన్ని చక్కగా పోషించాలనే మంచి ఉద్దేశంతో మధు నరసాపురం గ్రామంలోనే తనకు వచ్చిన పంచర్ షాప్ ను పెట్టుకుని అక్కడ ఉన్న మోటార్ వెహికల్స్ టైర్ల కు పంచర్లు,గాలి పట్టడం వృత్తిని చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. నెలరోజుల క్రితం అనుకోకుండా అతను పంచర్ వేస్తున్న సమయంలో గాలి ఎక్కువైనా కారణంగా టైర్ పెద్ద శబ్దం తో పగిలి అందులో ఉన్న డిస్క్ అతని తలకు బలంగా తాకడంతో అతను చాలా తీవ్రంగా గాయపడ్డాడు కోమాలోకి వెళ్లిపోవడం జరిగింది అతనిని తల్లిదండ్రులు చాలా దుఃఖంతో బాధపడుతూ అతనిని తీసుకుని కర్నూల్ గవర్నమెంట్ పెద్ద హాస్పిటల్ లో చేర్పిస్తే మూడు రోజులు ట్రీట్మెంట్ తర్వాత అతను కోలుకోలేక మరణించడం జరిగింది.ఇప్పుడు ఆయన కుటుంబం ఉన్న ఒక్కగానొక్క కొడుకుని పోగొట్టుకొని తీవ్రమైన దుఃఖంలో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతు వున్న ఒక్క కొడుకును,చెట్టంత ఎదిగి అండగా ఉండాల్సిన కుమారుడ్ని పోగొట్టుకొని అనేక కష్టనష్టాలతో ఆనారోగ్యంతో,అప్పులతో అల్లాడుతున్న ఆ కుటుంబానికి చేయూతగా నిలుద్దాం మనకు చేతనైన చిన్న సహాయం అయిన అందించండని హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ అధ్యక్షులు హరి సింహనాయుడు ఇచ్చిన పిలుపుకు మానవత్వం తో స్పందించిన కర్నూలు జిల్లా టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ నారనరసింహరావు తన పుట్టినరోజు సందర్భంగా రూ,500, కర్నూల్ రెడ్ క్రాస్ సొసైటీ మాజీ ట్రెజరర్ జూలకంటి రఘునాథరెడ్డి ఆద్వర్యంలో,పూర్ కిట్టును,బెంగళూరుకు చెందిన ఇంజనీర్ వాల్మీకి రాము రూ,2016, హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ అధ్యక్షులు హరి సింహనాయుడు రూ,2000, ప్రముఖ గాయకులు సురేష్,రేఖా ప్రియ రూ,1000, వైద్యం రామనాయుడు రూ,500,బీ.వి. నాగ సుదర్శన్ రెడ్డి రూ,500,ఇంజనీర్ వడ్ల శివ ప్రసాద్ర రూ,500,గూడూరు గ్రంథాలయ అధికారిణి కవిత బాయి రూ,500,పి.బాలజీ రూ,500,నారాయణ మాదిగ రూ,500,జయదేవ రెడ్డి రూ, 300,యన్.నాగరాజు వంద,గణం ఈశ్వర్ వంద నగదును ఆ కుటుంబానికి హెల్పింగ్ హాండ్ సేవా సంస్థ ఆధ్వర్యంలో నరసాపురం గ్రామానికి వెళ్లి వారి ఇంటిదగ్గర వారిని పరామర్శించి అందించారు. బియ్యం,నిత్యవసర సరుకులు అందించి కన్నీరు మున్నీరవుతున్న కుటుంబాన్ని ఓదార్చి అండగా ఉంటామని తెలిపారు.ఈ సందర్భంగా హరిసింహనాయుడు మాట్లాడుతూ నిరుపేద మధు కుటుంబాన్ని ఆదుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. వెల్దుర్తి మండలం అధికారులు, నాయకులు మీ కుటుంబానికి చేతనైన సహాయం చేయాలని కోరారు.

# కొండల్లో గుట్టల్లో కాకుండా మంచి ప్రదేశాలలో ఇళ్లస్థలాలు పంపిణీ చేయాలి






**వెల్దుర్తి నవంబర్ 6 ప్రతినిధి ( ప్రజా జ్యోతి )** వెల్దుర్తి పట్టణం జగనన్న కాలనీ రద్దుచేసి అర్హులైన వారికి మరొకచోట ఇంటి స్థలం కేటాయించాలి.రాజకీయ జోక్యం లేకుండా ప్రతి వ్యక్తికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలి ప్రభుత్వ స్థలాలలో వాగు వంకలలోఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన కట్టడాలను అరికట్టాలి అప్లై చేసిన ప్రతి వ్యక్తికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి గ్రామాలలో మూడు సెంట్లు స్థలం పట్టణాలలో రెండు సెంట్లు స్థలం ఇవ్వాలి అర్హులైన ప్రతి పేద వాళ్లకు గృహ నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలి సిపిఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టి కృష్ణ.చిన్న వ్యాపారస్తుల సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు వెల్దుర్తి ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ ధర్నాకు అధ్యక్షతన సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి చిన్నమాదులు. సిపిఐ నాయకులు శివ.అధ్యక్ష వహించగా ఈ సందర్భంగా సిపిఐ కార్యదర్శి టీ.కృష్ణ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులు అప్లై చేసిన ప్రతి పేద వాళ్లకు గ్రామాల్లో మూడు సెంట్లు స్థలం పట్టణంలో రెండు సెంట్లు స్థలం సెంట్లు ఇవ్వాలని వారన్నారు గత ప్రభుత్వంలో జగనన్న కాలనీ కాకుండా కొండల్లో గుట్టల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా గా కూటమి ప్రభుత్వమైన ప్రజలకు అనువైన ప్రదేశాలలో అప్లై చేసిన ప్రతి పేద వాళ్లకు గ్రామాల్లో మూడు సెంట్లు సెంట్లు స్థలం పట్టణంలో రెండు సెంట్లు స్థలం ఇవ్వాలని వారన్నారు ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా గ్రామాలలో పట్టణాలలో అర్హులైన పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి అలాగే గృహ నిర్మాణానికి ఐదు లక్ష రూపాయలు కూటమి ప్రభుత్వం తక్షణమే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు పట్టణంలో ఉన్న జగనన్న కాలనీ రద్దుచేసి అర్హులైన ప్రతి వ్యక్తికి మరొక చోట ప్రదేశాల స్థలం చూపించాలని వారన్నారు వెల్దుర్తి పట్టణంలో ఉన్న జగనన్న కాలనీ రద్దుచేసి అర్హులైన ప్రతి వ్యక్తికి మరొక చోట నివాసానికి అనుకూలమైన ప్రదేశంలో స్థలం చూపించాలని వారన్నారు ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో చిన్న వ్యాపారస్తుల సంఘం రామాంజనేయులు అనీల సిపిఐ మండల నాయకులు డి రాజు అర్హులైన ప్రజలు మహిళలు సౌజన్య సునీత శ్రీ లక్ష్మి శ్రీలక్ష్మి సౌజన్య రాధా పద్మావతి రేణుక సంధ్య కుమారి తదితరులు పాల్గొన్నారు

# గుండ్రేవుల, వేదవతి ప్రాజెక్టులను పూర్తి చేయాలి



**కర్నూలు నవంబరు 06 ప్రతినిధి ( ప్రజా జ్యోతి )** గుండ్రేవులా,వేదావతి,సిద్దేశ్వరం అలుగు వెంటనే నిర్మించాలని, ప్రాజెక్టులు పూర్తీ చేయాలని కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ తెలియజేశారు.బుధవారం విజయవాడ ఆంధ్ర రత్న భవన్ రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిల రెడ్డి గారికి, నంద్యాల డిసిసి అధ్యక్షులు ఏఐసిసి మెంబర్,కర్నూలు జిల్లా కాంగ్రెస్ ఇంచార్జి లక్ష్మీ నరసింహ యాదవ్ తో కలిసి కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ వినతి పత్రం సమర్పించారు. అనంతరత్నం మాట్లాడుతూ ఆదోని డివిజన్లలో వలసలను నిర్మూలించాలని,ఆదోనిని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలని, ప్రభుత్వముపై ఒత్తిడి చేసే విధంగా త్వరలో ఉమ్మడి కర్నూలు జిల్లా నందు పీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిల రెడ్డి గారు పాదయాత్ర చేయాలనీ ఆనంతరత్నం కోరారు. గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మించాలనీ,మా ప్రాంత ప్రజల వలసలను నివారించాలి. వేసవి కాలం వస్తే కర్నూలు జిల్లాలోని ఆదోని డివిజన్ ప్రజలు పిల్లాపాపలతో తట్ట బుట్ట సర్దుకొని ఊర్లకు ఊర్లు ఖాళీవుతున్నాయి. విద్యార్థుల చదువుకి భంగం కలుగుతున్నది.ఈ దేశానికి స్వాతంత్రం వచ్చింది కానీ ఇక్కడి ప్రజలు ఇక్కడ బ్రతకడానికి స్వతంత్రం రాలేదు. తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రబాబు నాయుడు గారు ఎలక్షన్ టైం లో 2014 సంవత్సరంలో గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మిస్తాం ఇక్కడి ప్రజల వలసలను నివారిస్తాం అని ప్రజల ముందు వాగ్దానం చేసి శిలాఫలకం వేశారు.ఇంతవరకు అతి, గతి లేదు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సమయంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణం కోసం భూ సర్వే చేయించారు.రాజశేఖర్ రెడ్డి గారు ఉండి ఉంటే గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మించి ప్రజల వలసలను నివారించేవారు.కావున గుండ్రేవుల వేదవతి మొదలగు ప్రాజెక్టులను పూర్తి చేయాలని కర్నూలు జిల్లాలో షర్మిలమ్మ గారు పాదయాత్ర చేయాలని కర్నూలు జిల్లా కాంగ్రెస్ ఇన్చార్జి జె లక్ష్మీనరసింహ యాదవ్ గారితో కలిసి కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ కోరారు. వీటికి షర్మిలమ్మ గారు సానుకూలంగా స్పందించందని అనంతరత్నం మాదిగ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు కోఆర్డినేటర్ కాశీంవలి,పత్తికొండ కోఆర్డినేటర్ బి క్రాంతి నాయుడు,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేందర్ నాయుడు,కర్నూల్ 11వ వార్డు ఇన్చార్జ్ యం సుంకన్న తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల సమస్యల పైన, మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ పైన రాజీలేని పోరాటం

చేస్తామని వైయస్ జగన్ కి తెలిపిన:వంశీ యాదవ్




**గుంతకల్లు నవంబర్ 6 (ప్రజా జ్యోతి):** గురువారం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో విజయవాడ తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో జరిగిన రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యవర్గ సమావేశంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ని విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీ యాదవ్ కలిసి వైయస్ జగన్మోహన్ రెడ్డికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం వంశీ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి 17 మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరణ చేయకుండా వైయస్సార్ విద్యార్థి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు కూడా చేస్తాం అని అదేవిధంగా రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యల పైన కూడా రాజీలేని పోరాటాలు చేస్తామని వైయస్ జగన్మోహన్ రెడ్డికి తెలియజేయడం జరిగింది.

## విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి.

.... డాక్టర్ బాబు.



**రుద్రవరం నవంబర్ 06 ప్రజా జ్యోతి న్యూస్** విద్యార్థిని విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ బాబు తెలిపారు. గురువారం నరసాపురం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రీయ బాల స్వచ్ఛ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు ఆరోగ్యం పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని చేతులను పరిశుభ్రంగా కడుక్కోవాలని ఆహారమును నమిలి మింగాలని అలాంటప్పుడే రక్తహీనత ఉండదని అన్నారు. వర్షాకాలంలో వచ్చే జలుబు, దగ్గు, జ్వరము ,వాంతులు, విరేచనాలు, వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. అలాగే విద్యార్థులకు ఎత్తు, బరువు ,హిమోగ్లోబిన్ పరీక్షలను నిర్వహించారు. రక్తహీనత వల్ల నష్టాలను కూడా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ రామలక్ష్మి, ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది సూపర్వైజర్ భూలక్ష్మి, ఎమ్మెల్ హెచ్పి నిరీక్షణ, హెల్త్ అసిస్టెంట్ భాష ,ఆశ కార్యకర్త శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ అభివృద్ధికి కలెక్టర్ ప్రత్యేక చర్యలు



**బాపట్ల నవంబర్ 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా కలెక్టరేట్ అభివృద్ధి పనులపై కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ గురువారం ఆకస్మికంగా సమీక్ష నిర్వహించారు. ప్రజా సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని, ప్రాంగణాన్ని ఆధునికీకరించే చర్యలు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. కలెక్టరేట్ వెనుక క్యాంపస్‌లో ప్రహరీ గోడ నిర్మాణం తక్షణమే ప్రారంభించాలని, సమీకృత కలెక్టరేట్ నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలించి రహదారుల పనులను త్వరగా ప్రారంభించాలని ఆర్అండ్‌బి అధికారి అరుణకుమారిని ఆదేశించారు.ప్రజలు మరియు సిబ్బంది ప్రయోజనార్థం ఏటీఎం ఏర్పాటు చేయాలని ఎల్డీఎం శివకృష్ణకు, అరకు కాఫీ సెంటర్ ఏర్పాటు చేయాలని మెప్మా పిడికి సూచించారు. పోలీస్ కవాతు మైదానాన్ని ఎత్తుపల్లాలు లేకుండా సమతుల్యం చేసి, నీరు నిల్వ కాకుండా మురుగు కాల్వను నిర్మించాలని చెప్పారు. దీర్ఘకాల ప్రయోజనం పొందేలా ప్రణాళికతో పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ గంగాధర్ గౌడ్, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి,ఈటీసీ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి కళ్యాణానికి,ఏపి సాధు సమ్మేళనం ఏర్పాట్లను పరిశీలించిన సి. ఐ, ఎస్. ఐ





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం రాపాక గ్రామంలో కొండపై వెలసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద అంగరంగ వైభవంగా స్వామివారి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. వీటితోపాటు కృష్ణాపురం ( గారపేట ) గ్రామంలో ఏపీ సాధు పరిషత్ అధ్యక్షులు స్వామి శ్రీనివాసా సంద ఆధ్వర్యంలో భారీ ఎత్తున మూడవ శనివారం నాడు ఏపీ సాధు సమ్మేళనం కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆమదాలవలస సి. ఐ సత్యన్నారాయణ , ఎస్. ఐ సత్యన్నారాయణ ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉండటంతో ప్రత్యేకంగా పర్యవేక్షించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సాధు పరిషత్ అధ్యక్షులు స్వామి శ్రీనివాసా నంద సరస్వతీ , టిడిపి జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, మండల యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాసరావు, ఉప ఎంపీపీ ప్రతినిధి వండాన వెంకట రావు, వండాన అప్పన్న , కొంచాడ గొల్లయ్య ,మహేష్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల గుర్తింపు కొరకు గ్రామసభ

- పొందూరు , లోలుగు ,బాణం గ్రామాలలో గ్రామసభ నిర్వహణ
- పలు పనులను ఆమోదం చేస్తూ తీర్మానం

**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం పొందూరు, లోలు గు ,బాణం ,గ్రామ పంచాయతీలలో 2026 - 27 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం శ్రామికులకు పనులు కల్పించుటకు గాను పొందూరు ,లోలుగు,బాణం గ్రామాలలో గురువారం నాడు గ్రామసభను నిర్వహించారు. ఈ మేరకు ఇటీవల ప్రణాళికా ప్రక్రియ ద్వారా క్షేత్ర స్థాయిలో గుర్తించిన చెరువులు ,కాలువల పుడిక తీత తో పాటు మొక్కలు నాటు పనులు మొదలగు పనులను ఆమొదము చేస్తూ తీర్మానాలు చేశారు. లోలుగు గ్రామ సభలో జెడ్పీటీసీ లోలుగు కాంతారావు , కూటమి నాయకులు లోలుగు శ్రీరామ మూర్తి ,సాయి కుమార్ , పంచాయతి కార్యదర్శి విష్ణు ,పొందూరు గ్రామ సభ లో సర్పంచ్ రేగిడి. లక్ష్మి ,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చిగిలిపల్లి రామ్ మోహన్ ,పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి శ్రీరంగ నాయకులు ,దండా.రవికుమార్ ,డిప్యూటీ ఎం.పి.డీ.ఓ. పొందూరు సింహాచలం ,ఈ. ఓ..మోహన్ బాబు ,ఏ.పి.ఓ..శ్రీనివాస రావు , వెలుగు ఏ. పి.ఎం రమణ మూర్తి , సచివాలయ ,ఎన్. ఆర్.ఈ. జి.ఎస్ ,వెలుగు సిబ్బంది ,బానాము గ్రామ సభలో స్థానిక ప్రజా ప్రతినిధులు గ్రామ పంచాయతి కార్యదర్శి పాల్గొన్నారు




# ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభల లోగో ఆవిష్కరణ.

**కర్నూలు నవంబర్ 6 ప్రతినిధి ( ప్రజా జ్యోతి )** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కర్నూలు జిల్లా 50వ స్వర్ణోత్సవ మహాసభలు 2025 డిసెంబర్ 4, 5 తేదీలలో ఆలూరు పట్టణంలో ఘనంగా జరగనున్న సందర్భంగా, గురువారం జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి కార్యాలయంలో లోగో ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ ఆర్జేడీ డాక్టర్ సి. సురేష్ బాబు, ఆర్ఐఓ లాలప్ప, గురుకుల జిల్లా సమన్వయ అధికారి శ్రీదేవి గార్లు పాల్గొని, ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా స్వర్ణోత్సవ మహాసభల లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప గారు, విద్యార్థుల జీవితాల్లో మార్పు కోసం, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరంగా పోరాటాలు సాగిస్తున్న ఎస్ఎఫ్ఐ ఈ మహాసభల ద్వారా గత 49 మహాసభల ఉద్యమ అనుభవాలను సమీక్షించి, భవిష్యత్ కార్యాచరణకు దిశానిర్దేశం చేయబోతుందని తెలిపారు. గత మహాసభల్లో విద్యార్థి ఉద్యమానికి నాయకత్వం వహించిన స్ఫూర్తిని తీసుకొని, కొత్త పోరాట దిశలను ప్రకటించబోతున్నామన్నారు. అలాగే కర్నూలు జిల్లాలో ఎస్ఎఫ్ఐ అనేక చారిత్రక విజయాలు సాధించిందని గుర్తు చేశారు. రాయలసీమ యూనివర్సిటీ స్థాపన, పేద విద్యార్థుల హాస్టల్ సమస్యల పరిష్కారం, ప్రభుత్వ కళాశాలల రక్షణ, విద్యార్థి హక్కుల కోసం నిరంతర ఉద్యమాలు వంటి అంశాల్లో ఎస్ఎఫ్ఐ ప్రత్యేక పాత్ర పోషించిందన్నారు. పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు విద్య అందుబాటులో ఉండేలా ఎస్ఎఫ్ఐ నిరంతర పోరాటం సాగిస్తోందని తెలిపారు. ప్రస్తుతం విద్యా రంగం ప్రైవేటీకరణ దిశగా వేగంగా సాగుతుండటంతో పేద విద్యార్థులు నాణ్యమైన విద్యకు




దూరమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్య ప్రతి మనిషికి హక్కు, అది వ్యాపార వస్తువు కాదని ఎస్ఎఫ్ఐ ధృవీకరిస్తోందన్నారు. ఈ మహాసభల ద్వారా ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతం, ప్రతి పాఠశాల, కళాశాలలో తగిన బోధకులు, వసతులు కల్పన, విద్యా రంగానికి లో కనీసం 6% కేటాయింపు, పేద విద్యార్థులకు ఉచిత బస్సు పాస్‌లు, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ సమయానికి విడుదల వంటి ప్రధాన డిమాండ్లపై చర్చించనున్నట్టు తెలిపారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 1970లో కేరళలో స్థాపించబడిన విద్యార్థి ఉద్యమ సంస్థ. "అధ్యయనం పోరాటం" అనే నినాదంతో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే మూడు ప్రధాన లక్ష్యాలతో ముందుకు సాగుతోంది. దేశవ్యాప్తంగా విద్యార్థి హక్కుల పరిరక్షణలో, ప్రజా విద్యా బలోపేతంలో ఎస్ఎఫ్ఐ కీలక పాత్ర పోషిస్తోంది. గత 55 సంవత్సరాల్లో ఎస్ఎఫ్ఐ అనేక మేధావులను, రాజకీయ నాయకులను, ఉపాధ్యాయులను, సామాజిక నాయకులను తయారు చేసిన స్ఫూర్తిదాయక సంస్థగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అమర్, అంజి, నగర నాయకులు పృథ్వి, తేజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కోటి రూపాయల నూతన బీటి రోడ్డును ప్రారంబించిన పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి గారు







**కర్నూలు నవంబర్ 6 ప్రతినిధి ( ప్రజా జ్యోతి )** కల్లూరు అర్బన్ 19 వ వార్డ్ జోహరాపురం రోడ్ మదర్ ల్యాండ్,రామ ప్రియ నగర్ మెయిన్ రోడ్ నందు కోటి రూపాయల విలువగల నూతన బీటీ రోడ్డు, వెంకటాద్రి నగర్ నందు సీసీ రోడ్ 9,98,000/- లు,మరియు నాగిరెడ్డి రెవెన్యూ కాలని పార్కు అభివృద్ధి చేయుట కొరకు 9,98,000/- లు శంకుస్థాపన కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పాణ్యంఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి గారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి గారు,19 వార్డ్ ఇంచార్జి మరియు తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్ గారు వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి గారు, వార్డ్ నాయకులు చాంద్ బాషా,రమేష్ యాదవ్, సుబ్బు,కరీష్ మరియు మున్సిపల్ అధికారులు, సచివాలయం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా చురుకుగా పనిచేయాలి:

విద్యార్థి నాయకులు బలరాం యాదవ్

**ఏమ్మిగనూరు నవంబర్ 06(ప్రజా జ్యోతి ):** తాడేపల్లి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో వైయస్ఆర్ విద్యార్థి విభాగ నేతలతో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సమావేశం నిర్వహించడం జరిగింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే శ్రీ కె చెన్నకేశవరెడ్డి మరియు రాష్ట్ర కార్యదర్శి పార్లమెంట్ శ్రీ కె జగన్మోహన్ రెడ్డి, ఎమ్మిగనూరు నియోజవర్గ ఇన్చార్జ్ రాజీవ్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఈరోజు జరిగిన తాడేపల్లి విద్యార్థి విభాగాల మీటింగ్ కి పాల్గొనడం జరిగింది. విద్యార్థి విభాగ నాయకులు పార్టీ కార్యకలాపాలు, విద్యార్థుల సమస్యలు మరియు భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలపై జగన్ మోహన్ రెడ్డి గారితో చర్చించారు. విద్యార్థి విభాగం పార్టీ సిద్ధాంతాలు, వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా మరింత చురుకుగా పనిచేయాలని జగన్ గారు సూచించారు. ఈ సమావేశం పార్టీ బలోపేతానికి, విద్యార్థి విభాగం సమన్వయానికి, భవిష్యత్ కార్యక్రమాల రూపకల్పనకు దారితీసిందని నాయకులు తెలిపారు. ఈ సమావేశం అనంతరం వైయస్ఆర్ విద్యార్థి విభాగం ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు బాలరాం యాదవ్, కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రకాశ్ రెడ్డి, ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షుడు కైరవాడి చాంద్ భాష, ఎమ్మిగనూరు నియోజకవర్గ వాలంటీర్ విభాగ అధ్యక్షుడు యస్.కె బాబూలాల్ సోషల్ మీడియా నందవరం మండల అధ్యక్షుడు మోహన్ రెడ్డి, మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.




## వసతి గృహాలలో పూర్తిస్థాయి వార్డెన్లు.మేట్రీలను నియమించాలి విద్యా కమిటీల విజ్ఞప్తి.

**అనంతగిరి మండలం. నవంబర్ 6. ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్.శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండల పరిధిలో గల గిరిజన బాలురు. బాలికల వసతి గృహాలకు పూర్తిస్థాయి వార్డెన్లు.మేట్రీలను నియమించి విద్యార్థిని.విద్యార్థులకు ఆరోగ్య భద్రత ఉండేలా పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిని శాఖ పరమైనచర్యలు తీసుకోవాలని అనంతగిరి మండల విద్యా కమిటీల చైర్మన్లు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.కొన్ని పాఠశాల లవసతి గృహాలకు నామమాత్రపు వార్డెన్లను. మేట్రీలను నియమించి విద్యార్థిని. విద్యార్థుల బాధ్యతలు అప్పగించడం వలన ప్రయోజనం లేదని విద్యా కమిటీచైర్మన్లు చెప్తున్నారు. ఇటీవల కాలంలో ఆరోగ్య సమస్యలతో ఒకరిద్దరు గిరిజన బాలికలు మృతి చెంది ఉన్నారని గుర్తు చేశారు. 2023.24 సంవత్సరాలలో అనేక సంఘటనలు చోటుచేసుకున్నాయని అటువంటి సంఘటనలు పునరుద్ధరణ కాకుండా ప్రాజెక్ట్ అధికారిని పగడ్బందీ చర్యలు తీసుకోవాలని చైర్మన్లు కోరుతున్నారు.

## ఉమామహేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్ :** ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో గేదెలవానిపేట జంక్షన్ వద్ద కొలువై ఉన్న శ్రీ ఉమామహేశ్వర ఆలయం నందు కార్తీకమాస పుణ్యకాలమైన బహుళ పాడ్యమి సందర్భంగా ఆలయ ధర్మకర్త , శివమాల గురుస్వామి బంకుపల్లి దుర్గా శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో వేకువజాము నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా శివమాల స్వాములను ప్రత్యేక అభిషేకాలు నిర్వర్తించి అనంతరం మెట్టెక్కివలస, గేదెలవానిపేట ,సొట్టవానిపేట, ఓసావానిపేట , రెడ్డి పేట మొదలగు పరిసర గ్రామం భక్తులు స్వామి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేశారు. వీటితోపాటు కార్తీక దామోదర పుణ్య కాలం అయినందున ద్వీపదానం, సాలిగ్రహ దానం చేసిన భక్తులను సుఖసంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆశీర్వాదం అందజేశారు.





## మహా యజ్ఞంలో ఎమ్మెల్యే బీవీ ప్రత్యేక పూజలు



**ఎమ్మిగనూరు నవంబర్ 06(ప్రజా జ్యోతి ):** శ్రీ కృష్ణ కాలచక్రం, 87వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం సందర్భంగా ఎమ్మిగనూరు వీవర్స్ కాలనీ మైదానంలోని యజ్ఞశాలలో నిర్వహిస్తున్న అతిరుద్ర హోమంలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గురువారం పాల్గొన్నారు. 14 రోజుల పాటు జరిగే ఈ మహా యజ్ఞంలో భాగంగా లక్ష్మీ కుబేర లక్ష్మీనరసింహ ధన్వంతరి హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం ఢీకొని పలువురు స్కూల్ విద్యార్థులకు గాయాలు



**తాళ్లపూడి, నవంబర్6, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం కాలేజీ సెంటర్ వద్ద గురువారం సాయంత్రం సమయంలో బస్ కోసం ఎదురుచూస్తున్న స్కూల్ విద్యార్థులను అతి వేగంగా వచ్చిన ద్విచక్ర వాహనం మరొక ద్విచక్ర వాహనాన్ని ఢీకొని అదుపు తప్పి విద్యార్థులపైకి దూసుకువెళ్ళిందిపలువురు విద్యార్థులుగాయాల పాలయ్యారు. చికిత్స నిమిత్తం విద్యార్థులను ఆసుపత్రి కి తరలించారు పలు విద్యార్థులకు కాళ్లు విరిగినట్లు సమాచారం. ఇష్టానుసారంగా అతివేగంగా బైక్ నడిపే యువతకు కళ్లెం వేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని ఆ సంఘటన ప్రత్యక్షంగా చూసినవారు కోరుతున్నారు

## పామిడి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 9న ఉచిత కంటి మెగా వైద్య శిబిరం...



**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి..** పామిడి పట్టణంలోని బావసారక్షత్రియ కళ్యాణ మండపం లో 6వ తేదీ ఆదివారం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటివైద్య మెగాశిబిరం నిర్వహిస్తున్నట్లు లైన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రభుత్వ ఆయుష్ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు, లైన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు రఘువీరరావు ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఆరోజు శిబిరంలో ప్రఖ్యాతిగాంచిన బెంగళూరుకు చెందిన శంకర కంటి ఆసుపత్రి వైద్య నిపుణులచే ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కంటి పరీక్షలు నిర్వహింపబడునని వారు పేర్కొన్నారు. పామిడి మండలమే కాక చుట్టుప్రక్కల మండలాలకు చెందిన కంటి జబ్బు గలవారు పాల్గొని ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కంటి పరీక్ష నిర్వహణలో ఆపరేషన్ అవసరమైన వారందరిని శంకర కంటి ఆసుపత్రి చెందిన బస్సులు బెంగళూరుకు ఉచితముగా అదే రోజున తీసుకొనిపోయి ఆపరేషన్ అయిన మరుసటిరోజు తిరిగి పామిడి పట్టణమునకు చేర్చెదరని వారు తెలిపారు. శిబిరంలో పాల్గొను కంటి జబ్బు వారు ఆధార్ కార్డ్ జిరాక్స్ 2కాఫీలు, 2 పాస్ ఫోటోలతో పాటు శుభ్రముగా తలంటు స్నానం చేసి ఉతికిన దుస్తులు వేసుకొని మూతికి మాస్కు ధరించుకొని రావలసిందిగా వారు పేర్కొన్నారు. బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి వారు ఉచిత భోజన సౌకర్యములు కూడా నిర్వహించగలరని తెలిపారు.

# విద్యార్థులు, ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి.







జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు

జిల్లా ఎస్పీ గారి ఆదేశాలతో కళాశాల, స్కూల్ యాజమాన్యాలకు నోటీసులు జారీ చేసిన కర్నూలు పోలీసులు.

**కర్నూలు నవంబరు 06 జిల్లా ప్రతినిధి ( ప్రజా జ్యోతి )** ఆటోలు,కళాశాల,స్కూల్ బస్సులలో విద్యార్దులను, ప్రజలను పరిమితికి మించి ఎక్కించుకుని ప్రయాణించకూడదు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కౌన్సిలింగ్ చేసిన పోలీసులు.ఆటోలు,స్కూల్, కళాశాల బస్సులు విద్యార్దులు, ప్రజలను ఎక్కించుకుని పరిమితికి మించి ఓవర్‌లోడ్‌తో ప్రయాణించడం చాలా ప్రమాదకరమని ఇది ప్రమాదాలకు దారితీస్తుందని ,విద్యార్థులు ప్రజల భద్రతకు ముప్పు కలిగిస్తుందని జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు గురువారం తెలిపారు.జిల్లా ఎస్పీ గారి ఆదేశాలతో పోలీసు అధికారులు ఆయా కళాశాలలు,స్కూల్ యాజమాన్యాలకు పోలీసుల నిబంధనలు, సూచనలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని నోటీసులు జారీ చేశారు.ఆటో డ్రైవర్ల కు రహదారి భద్రత నిబంధనల పై పోలీసులు కౌన్సిలింగ్ చేశారు.ఆటోలు, స్కూల్, కళాశాల బస్సులలో నిర్దేశిత సంఖ్య కంటే ఎక్కువ మంది ప్రయాణిస్తే, ప్రమాదం జరిగినప్పుడు నష్టం ఎక్కువవుతుందని సూచించారు. ఆయా పోలీసుస్టేషన్ల పరిధులలో ఆటో డ్రైవర్ల కు ట్రాఫిక్ రూల్స్ పై పోలీసులు పలు సూచనలు చేశారు.స్కూల్,కళాశాల బస్సులు, ఆటోలు ఓవర్ స్పీడ్ తో వెళ్ళకూడదన్నారు. ముఖ్యంగా విద్యార్థులను ఎక్కించుకుని రాంగ్ రూట్ లలో ప్రయాణించ కూడదన్నారు. ఓవర్ టేక్ చేయకూడదన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదన్నారు.డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్‌ఫోన్ వాడకాన్ని నివారించాలన్నారు. ఆటోలను రోడ్ల వెంట ఎక్కడపడితే అక్కడ నిలపడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందని, ఆటోలలో అధిక సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించుకోవద్దన్నారు. విద్యార్దులను,ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

## రోడ్ల మీదే ఉంటాయి ప్రయాణికులకు ప్రమాదమే



విడవలూరు నవంబర్ 6 ( ప్రజా జ్యోతి ) మండలంలోని వావిళ్ళ గ్రామంలో సెంటర్లో రోడ్ల మధ్యలో ఆవులు ఎవరు లేపినా లేవు వాహనదారులు అలాగే ప్రయాణికులను ఇబ్బందికరంగా చేస్తున్నాయని ప్రయాణికులు సెంటర్లో నిలబడి ఉంటే వాళ్లపై వెళ్లడం, వాళ్లని కుమ్మటం చేస్తున్నాయని ఎటువంటి వాహనం వచ్చినా అక్కడ నుంచి లేయకుండా అలానే ఉంటున్నాయని ఇకనైనా స్పందించి రైతులు వదలకుండా చూసుకోవాలని అన్నారు అలాగే ఆదమరిస్తే మనుషుల పైకి వెళ్తున్నాయని వావిళ్ళ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా స్పందించి రోడ్లమీద కి రాకుండా చేయాలని ప్రయాణికులు, వాహనదారులు, వావిళ్ళ ప్రజలు కోరారు.

## ఘనంగా దేశభక్తి గీతం వందేమాతర 150 వ వార్షికోత్సవం

**నవంబర్ 7 ఉదయం 10 గంటలకు జిల్లా వ్యాప్తంగా సామూహిక గానం**

**: కలెక్టర్ కీర్తి చేకూరి**





**రాజమహేంద్రవరం/తాళ్లపూడి, నవంబర్6, ప్రజాజ్యోతి న్యూస్** దేశభక్తి గీతం “వందేమాతరం” రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా నవంబర్ 7వ తేదీ ఉదయం 10 గంటలకు జిల్లా వ్యాప్తంగా సామూహిక వందేమాతరం గానం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన నిబంధనల ప్రకారం ఈ కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా ఒకే సమయానికి ఘనంగా నిర్వహించేందుకు అన్ని జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయి అధికారులకి సూచనలు జారీ చేసినట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలియ చేశారు.ప్రజలు స్వచ్ఛందంగా “ప్రజా ప్రదేశాలలో జరిగే ఈ సామూహిక గానం కార్యక్రమంలో పౌరులు, విద్యార్థులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొనాలని తెలిపారు.ప్రతి ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థ, ఇతర సంస్థల ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు వందేమాతరం గేయం సామూహికంగా ఆలపించాలన్నారు. తూర్పు గోదావరి జిల్లాలోని అన్ని శాఖాధిపతులు, విభాగాధికారులు, డివిజన్ మండల గ్రామ స్థాయి లో కార్పొరేషన్లు, సంస్థల అధికారులు తమ పరిధిలో వందేమాతరం గానం కార్యక్రమాన్ని సముచితంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు

## గొలుసు దొంగ ను అరెస్టు చేసిన త్రీటౌన్ పోలీసులు



**నవంబర్ 6 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** గొలుసు దొంగను అరెస్టు చేసినట్లు డిఎస్పీ భావన తెలిపారు. గురువారం స్థానిక డిఎస్పీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ పట్టణంలోని భగత్ సింగ్ కాలనీ 3 వ వీధిలో నివాసముండే దివంగత జానపాటి సింగరయ్య భార్య లక్ష్మీదేవి ఒంటరిగా అరుగుపై ఉండగా సుమారు 30 సంవత్సరాలు వయస్సు గల ముద్దాయి (ఒక మగ వ్యక్తి) వీధి రోడ్డుపై నడుచుకుంటూ పోతూ పిర్యాదికి దగ్గరగా వెళ్లి ఉన్నపళంగా పిర్యాది మెడలోని బంగారు గొలుసును లాక్కొని పారిపోయాడని, సదరు గొలుసు బరువు 30 గ్రాములు, విలువ సుమారు 2 లక్షల రూపాయలు అని గురువారం ఇచ్చిన పిర్యాదుపై ప్రొద్దుటూరు 3 పట్టణ పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేసి విచారణ చేస్తుండగా తన ఆదేశాల మేరకు త్రీ టౌన్ సిఐ వేణుగోపాల్ పర్య వేక్షణలో ఎస్సై వెంకటరెడ్డి, సిబ్బంది ప్రసాద్, సుబ్రహ్మణ్యం, జనార్ధన్ రెడ్డి లు పుర వీధులలో ఉన్న సిసి కెమరాలను పరిశీలించి నిందితున్ని గుర్తించి, గురువారం సాయంత్రము 4.30 గంటలకు కొర్రపాడు రోడ్డులోని పాలిటెక్నిక్ కాలేజీ గ్రౌండ్ లో హొూమస్ పేట కు చెందిన షేక్ మౌలాలిని అరెస్టు చేసి ముద్దాయి వద్ద నుండి సుమారు 30 గ్రాముల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నామని వివరించారు. ముద్దాయిని రిమాండ్ కు పంపుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డీఎస్పీ పి భావనతో పాటు త్రీటౌన్ సీఐ వి వేణుగోపాల్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనపధకాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన తాహసిల్దార్ ఎస్ ఎం ఫాజిల్.






**పోదూరు, నవంబర్ 6,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలను అనుసరించి మండల స్థాయి అధికారులు అందరూ వివిధ స్కూళ్లలో మధ్యాహ్నం భోజన పథకం తనిఖీ చేసినట్లు పోదూరు మండల తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ తెలిపారు.ఈసందర్భంగా గురువారం జిన్నూరు జిల్లా పరిషత్ హైస్కూల్ నందు తనిఖీ చేయగా 401 విద్యార్థులకు గాను 381 మంది విద్యార్థులు మిడ్ డే మిల్స్ స్వీకరించినట్లు ఆయన తెలిపారు . మెనూ ప్రకారము గురువారం వెజ్ బిర్యానీ, బంగాళదుంప కుర్మా , ఉడకబెట్టిన గుడ్డు వేసినట్లు తెలిపారు . విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు . భోజనము రుచికరంగానే ఉన్నదని ఆయన తెలిపారు.

## జర్నలిస్టు తండ్రి మృతికి నివాళులు అర్పించిన నేతలు



**వెల్దుర్తి నవంబర్ 06 ప్రతినిధి ( ప్రజా జ్యోతి )** క్రాంతికిరణం యూ ట్యూబ్ ఛానల్ ఖాజాహుస్సేన్ తండ్రి లాలు అనారోగ్యంతో వెల్దుర్తి లోని తన ఇంట్లో గురువారం మధ్యాహ్నం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ సీనియర్ నాయకులు,మాజీ యంపిపి. యల్.ఈ.జ్ఞానేశ్వరగౌడ్ ఖాజాహుస్సేన్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారికి సంతాపం తెలియజేశారు.ఆయన తో పాటు హెల్పింగ్ హాండ్స్ సొసైటీ అధ్యక్షులు హారిసింహనాయుడు, అమీర్ భాష, నాగేశ్వరరావు, రంగస్వామి తదితరులు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు

## ధర్మవరం గ్రామంలో మురళిరాజు పర్యటన రాపా నీలబాబు కుమారుడు తరుణ్ వివాహ వేడుక లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మురళిరాజు



**కాకినాడ జిల్లా నవంబర్ 06(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన రాపా నీలబాబు కుమారుడు తరుణ్ వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటు పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోళ్ల కాంతి సుధాకర్ ,ధర్మవరం సర్పంచ్ బెంతుకుర్తి సుశ్రీల,అబ్బాయి ,ఎంపీటీసీ నానిపల్లి చంటి ,కోలా తాతబాబు ,బొల్లు నాగేశ్వరరావు ,పోకనాటి వెంకటేశ్వరరావు ,జువ్వల దొరబాబు ,తూపాటి బాబ్జి ,యాళ్ల ఏసు ,జువ్వల ముసయ్య ,రాపా అప్పన్న దడాల నాగభూషణం ,రాపా రాజేష్ ,మారెళ్ల అప్పన్నబాబు ,జువ్వల రాజు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మొంథా తుఫాను వల్ల పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

**పంట నష్టపరిహారం చెల్లించాలి**

**సీపీఐ జిల్లా కార్యదర్శి మహేష్**



**అన్నమయ్య జిల్లా నవంబర్ 06 ప్రజా జ్యోతి** పీలేరు నియోజకవర్గంతో పాటు అన్నమయ్య జిల్లాలో మొంథా తుఫాను కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని,పంట నష్టపరిహారం చెల్లించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జిల్లా కార్యదర్శి మహేష్ ప్రభుత్వాన్ని కోరారు గురువారం వాయల్పాడు మండలం,తిటిగుంటపల్లి గ్రామం, మూరేవాండ్లపల్లి పంచాయతీ టేకులకోన లో టమోటా, బొప్పాయి పంటలను సీపీఐ -ఏపీ రైతు సంఘం నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా మహేష్, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి మాట్లాడుతూ మొంథా తుఫాను సృష్టించిన భీభత్సం వలన అన్నమయ్య జిల్లాలో పంటలు నష్టపోయిన రైతాంగాన్ని, తుఫాను బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు, గాలుల తీవ్రత కారణంగా పంటనష్టం జరిగిందని. అప్పులు చేసి పంటలు సాగుచేసిన రైతాంగానికి కన్నీరే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు.టమోటా, బొప్పాయి పంటలకు ఎకరాకు సుమారు రెండు లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి తుఫాను కారణంగా రైతాంగం తీవ్రంగా నష్టపోయారని మండలంలో ఉన్న సమస్య అధికారులు నష్టపోయిన పంటల వైపు చూడకపోవడం విచారకరమన్నారు తక్షణమే అధికారులు అన్నమయ్య జిల్లాలో తుఫాను కారణంగా పంటలు నష్టపోయిన పంటలను పరిశీలన చేసి, పంట నష్టపరిహారం చెల్లించడానికి ప్రభుత్వానికి నివేదిక పంపించాలని డిమాండ్ చేశారు.మొంథా తుపాను కారణంగా పంట నష్టపోయిన రైతుల కన్నీటి వ్యధ, గోడును పట్టించుకుని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు శివరామకృష్ణ దేవరా, ఏఐటీయూసీ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి నరసింహులు, రైతులు రామకృష్ణ, మురళి తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ కారణంగా నష్టపోయిన పంట ప్లాపు పరిశీలించిన అధికారులు





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం రాపాక గ్రామంలో ఇటీవల మొంథా తుఫాన్ కారణంగా వరి పంట చాలా వరకు నష్టపోయింది. దీంతో టిడిపి మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాసరావు అధికారులతో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పంట నష్టపరిహారాన్ని అంచనా వేసి రైతులకు న్యాయం చేయాలని శ్రీనివాస రావు కోరారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని ,రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి చిన్నం నాయుడు , పిసిని శివ , విఆర్వో శంకర్ , అగ్రికల్చర్ అసిస్టెంట్ దివ్య , పాల్గొన్నారు.

## మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి పరామర్శ



**ఇందుకూరుపేట నవంబర్ 6 ( ప్రజా జ్యోతి )** మండలంలోని వైసీపీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సిద్దవరపు గోపాల్ రెడ్డి బావగారు గంగపట్నం గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు కొండూరు శ్రీనివాసులు రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో గంగపట్నం లోని వారి స్వగృహానికి వెళ్లి వారి ఉత్తరక్రియలు పాల్గొని వారి చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించినమాజీ మంత్రి వైసీపీ రాష్ట్ర పిఎసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు మవులూరు శ్రీనివాసులురెడ్డి , ఏ పీ ఎల్ డి ఏ చైర్మన్ గొల్లపల్లి విజయకుమార్ , గ్రామ అధ్యక్షులు పంబాల జనార్దన్ రెడ్డి , గ్రామ రైతు విభాగం అధ్యక్షులు వేణుబాకా మహేందర్ రెడ్డి , పకిరయ్య , సుబ్రహ్మణ్యం మరియు స్థానిక వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## కోవూరు సర్కిల్ ఆఫీస్ ను ఆకస్మిక తనికీ చేసిన నెల్లూరు ఎస్పీ అజిత వెజెండ్ల



**కోవూరు నవంబర్ 6 ( ప్రజా జ్యోతి)** కోవూరు మండలం లోని కోవూరు పోలీస్ కార్యాలయాన్ని నెల్లూరు ఎస్పి అజిత వెజెండ్ల ఆకస్మిక తనికీ చేయటం జరిగింది. అనంతరం పోలీస్ సిబ్బందితో మాట్లాడుతూ స్టేషన్లోని క్రైం స్టేటస్, మరియు పెండింగ్ కేసులు వివరాలు కు సంబంధించి ముఖ్యంగా రౌడీ షీట్స్ ను అరికట్టే దిశగా నిఘా ఉంచాలని సిబ్బందికి సూచించారు. అలాగేఫైల్స్ అన్ని చెక్ చేయడం జరిగిందని సీఐ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్పి అజిత వైజెండ్ల మాట్లాడుతూ కోవూరు సర్కిల్ పోలీస్ స్టేషన్ను తనిఖీ చేయడం జరిగిందని అలాగే రౌడీషీటర్ల పట్ల కఠినంగా ఉండాలని నేను వచ్చినప్పుడుపోలీస్ సిబ్బంది అందరూ ఉన్నారని ప్రజలు సమస్య కోసం వస్తే వారికి వారిని కొంచెం పేషన్స్ గా మాట్లాడి వాళ్ళ సమస్యను తీర్చాలని మాట్లాడారు.

## జల్సా యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే సోదరుడి జన్మదిన వేడుకలు.....



**ఉదయగిరి నవంబర్ 6.(ప్రజా జ్యోతి న్యూస్)** ఉదయగిరి స్థానిక బస్టాండ్ సెంటర్ నందు గురువారం ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సోదరుడు డాక్టర్ కాకర్ల సునీల్ జన్మదిన వేడుకలను జల్సా యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జల్సా యాదవ్ మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నియోజవర్గ అభివృద్ధికి మరింత తోడ్పాటు సహాయ సహకారాలు అందించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ రియాజ్, హరీష్ యాదవ్, కొండపల్లి శ్రీనివాస్, సురేష్ రెడ్డి, బడబాగ్ని రాజు జల్సా యాదవ్ అభిమానులు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# పిల్లల కోసం ఆ మాత్రం చేయలేరా? ఆసక్తిగా సంతాన ప్రాప్తిరస్తు ట్రైలర్

విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తోన్న తాజా చిత్రం సంతాన ప్రాప్తిరస్తు  ఈ మూవీకి సంజీవ్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుత రోజుల్లో సంతానం కోసం యువత పడే పాట్లను ఇందులో చూపించనున్నారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ట్రైలర్ చూస్తే లవ్, పెళ్లి, పిల్లలు అనే కాన్సెప్ట్‌తో తెరకెక్కించినట్లు తెలుస్తోంది. చెప్పినమాట విననివాడే కొడుకు.. చెప్పినమాట విన్నట్లు నటించేవాళ్లే కూతురు.. అంతే పెద్దా తేడా లేదు... అనే డైలాగ్స్ నవ్వులు తెప్పిస్తున్నాయి. ప్రేమ పెళ్లి తర్వాత పిల్లల కోసం మన హీరో ఎన్ని కష్టాలు పడ్డారనేదే సంతాన ప్రాప్తిరస్తు. ఇంకెందుకు ఆలస్యం ట్రైలర్ చూసేయండి. ఈ చిత్రాన్ని పిల్లల దినోత్సవం కానుకగా నవంబర్ 14న రిలీజ్ చేస్తున్నారు. ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, అభినవ్ గోమటం, మురళీధర్ గౌడ్, జీవన్ కుమార్, తాగుబోతు రమేష్, రచ్చ రవి కీలక పాత్రలు పోషించారు.  ఈ సినిమాకు సునీల్ కశ్యప్ సంగీతమందించారు.


# అల్లు అర్జున్ లైనప్ చూస్తే షాక్ అవ్వాల్సిందే .. ఇక బన్నీ కెరీర్ నెక్స్ట్ లెవెల్‌కి



స్టైలిష్ స్టార్ నుండి ఐకాన్ స్టార్‌గా మారి నేషనల్ అవార్డ్ విన్నర్‌గా ఎదిగిన అల్లు అర్జున్ ఇప్పుడు ఇండియన్ సినిమా హిస్టరీలోనే అత్యంత హైప్ ఉన్న నటులలో ఒకరుగా నిలిచాడు. ప్రతి సినిమాలో తన స్టైల్, యాటిట్యూడ్, డైలాగ్ డెలివరీతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ వస్తున్నాడు.. పుష్ప: ది రైజ్ తర్వాత దేశవ్యాప్తంగా బన్నీ పేరు మార్మోగిపోతోంది. ఇప్పుడు ఆయన చేతిలో ఉన్న ప్రాజెక్టులు చూస్తే నిజంగా ఇండస్ట్రీ షాక్ అవుతోంది. ప్రస్తుతం బన్నీ కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో నటించబోతున్నాడు. సన్ పిక్చర్స్ నిర్మాణంలో రూపొందుతున్న ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అట్లీ మాస్ కమర్షియల్ టచ్, బన్నీ ఎనర్జీ కలిస్తే అది దేశవ్యాప్తంగా హవా చేసే సినిమా అవుతుందనే నమ్మకం అభిమానుల్లో ఉంది. కేజీఎఫ్, సలార్ సినిమాలతో పాన్ ఇండియా స్థాయికి ఎదిగిన దర్శకుడు ప్రశాంత్ నీల్తో అల్లు అర్జున్ జట్టు కట్టబోతున్నాడని సమాచారం. రవణం అనే టైటిల్‌తో దిల్ రాజు మధ్యవర్తిత్వంలో ఈ ప్రాజెక్ట్ డిస్కషన్స్ స్టేజ్‌లో ఉన్నట్లు ఫిలిం నగర్ టాక్. ఈ కాంబినేషన్ వస్తే అది హై వోల్టేజ్ యాక్షన్ డ్రామాగా రూపుదిద్దుకుంటుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. మహేష్ బాబు ప్రాజెక్ట్ పూర్తి అయిన తర్వాత ఎస్.ఎస్. రాజమౌళి అల్లు అర్జున్‌తో సినిమా చేయనున్నాడనే వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. 'పుష్ప' రేంజ్‌లో యాక్షన్, రాజమౌళి మేకింగ్ కలిస్తే అది ఇండియన్ సినిమాకు కొత్త ప్రమాణాలు సెట్ చేసే మూవీ అవుతుందని అభిమానులు నమ్ముతున్నారు. బాలీవుడ్ మాస్టర్ ఫిల్మ్ మేకర్ సంజయ్ లీలా భన్సాలీతో కూడా బన్నీ స్క్రిప్ట్ చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. పుష్ప తర్వాత వీరిద్దరూ టచ్‌లో ఉన్నారని, భన్సాలీ స్టైల్, అల్లు అర్జున్ స్క్రీన్ ప్రెజెన్స్ కలిస్తే అవార్డ్ రేంజ్ మూవీ అవుతుందని టాక్. ఇక మాస్ ఆడియన్స్‌ను ఉద్దేశించి బోయపాటి శ్రీను దర్శకత్వంలో సరైనోడు 2 రూపుదిద్దుకునే అవకాశముంది. బోయపాటి ఇప్పటికే బేసిక్ ఐడియా రెడీ చేసుకున్నారని, బన్నీ గ్రీన్ సిగ్నల్ కోసం ఎదురుచూస్తున్నారని సమాచారం. అలాగే కొరటాల శివ కూడా బన్నీ కోసం కొత్త స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. ఇంకా అధికారిక ప్రకటనలు వెలువడకపోయినా, అల్లు అర్జున్ ఈ లైనప్‌ను ఫైనల్ చేస్తే ఆయన స్థాయి పాన్ ఇండియా మాత్రమే కాదు , గ్లోబల్ స్టార్ స్థాయికి చేరుకోవడం ఖాయమని అభిమానులు అంటున్నారు.

# అన్‌లిమిటెడ్ ఫన్.. ఫంకీ రిలీజ్ ఎప్పుడంటే?

మాస్ కా దాస్‌గా పేరున్న టాలీవుడ్ హీరో విశ్వక్ సేన్ మాస్ చిత్రాలతో పాటు కామెడీ ఎంటర్‌టైనర్లతోనూ మెప్పించారు. ఈ ఏడాది లైలా అనే రొమాంటిక్ లవ్ స్టోరీతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. అయితే ఈ సినిమా అభిమానులను అంతగా మెప్పించలేకపోయింది. ప్రస్తుతం మరో ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్నారు. జాతిరత్నాలు ఫేమ్ అనుదీప్ దర్శకత్వంలో వస్తోన్న మూవీ ఫంకీ ఇప్పటికే టీజర్ రిలీజ్ చేయగా ఆడియన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంది. ఈ చిత్రంలో కయాద్ లోహర్ హీరోయిన్‌గా కనిపించనుంది. తాజాగా ఈ మూవీ రిలీజ్ డేట్‌ను మేకర్స్ ప్రకటించారు. వచ్చే ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు తీసుకు రానున్నట్లు వెల్లడించారు. 2026 ఏప్రిల్ 3న సమ్మర్‌లో థియేటర్లలో ఫంకీ సందడి చేయనుందని తెలిపారు. ఈ మేరకు స్పెషల్ పోస్టర్‌ను పంచుకున్నారు. ఈ సినిమాను శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో వీకే నరేశ్, వీటీవీ గణేశ్ కీలక పాత్రలు పోషించారు. ఈ మూవీకి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు.







# ప్రభాస్ 'స్పిరిట్'లో దగ్గుబాటి హీరో .. నెట్టింట హాట్ టాపిక్‌గా మారిన రూమర్!

టాలీవుడ్ నుంచి రాబోతున్న పాన్ ఇండియా మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్స్‌లో ఒకటి 'స్పిరిట్' చిత్రం ఒకటి. రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న ఈ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. 'అర్జున్ రెడ్డి', 'కబీర్ సింగ్', 'యానిమల్' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలతో హ్యాట్రిక్ కొట్టిన సందీప్ ఇప్పుడు ప్రభాస్‌ను ఏ రీతిలో చూపించబోతున్నాడు? అనేది అభిమానుల్లోనే కాదు, మొత్తం సినీ వర్గాల్లోనూ ఎగ్జైట్మెంట్ క్రియేట్ చేస్తోంది. సమాచారం ప్రకారం, చిత్రం ప్రీ ప్రొడక్షన్ వర్క్ పూర్తయింది. ఇటీవల హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలు జరిపారు. ఈ నెల చివర్లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. నిర్మాతలు ఈ సినిమాను అత్యంత భారీ స్థాయిలో రూపొందించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా త్రిప్తి దిమ్రి నటిస్తుండగా, ప్రకాశ్ రాజ్, కాంచన కీలక పాత్రల్లో కనిపించనున్నారు. అలాగే బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ విలన్‌గా నటిస్తున్నాడు. ఇక కొరియన్ నటుడు డాన్ లీ కూడా ఈ కథలో భాగమవుతున్నట్టు సమాచారం. సందీప్ సినిమాల్లో ప్రతినాయక పాత్రలకు ఎప్పటిలాగే ఈసారి కూడా భారీ ప్రాధాన్యం ఉండబోతుందని టాక్. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన మరో హాట్ రూమర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. టాలీవుడ్ వర్గాల సమాచారం ప్రకారం, దగ్గుబాటి కుటుంబానికి చెందిన హీరో అభిరామ్ ఈ సినిమాలో ఒక కీలక పాత్రలో నటిస్తున్నాడని ప్రచారం సాగుతోంది. తన పాత్రకు యారోగెన్సీ, ఓవర్ యాటిట్యూడ్, పవర్ఫుల్ ప్రెజెన్స్ ఉంటుందని ఫిల్మ్ సర్కిల్స్ చెబుతున్నాయి. అందుకు అనుగుణంగా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా స్వయంగా అభిరామ్‌ను అప్రోచ్ చేశారని ఇండస్ట్రీ టాక్. అయితే ఈ వార్తపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన మాత్రం వెలువడలేదు. దగ్గుబాటి కుటుంబం నుంచి వెంకటేష్, రానా ఇప్పటికే విజయవంతమైన కెరీర్‌ను కొనసాగిస్తుండగా, అభిరామ్ మాత్రం తన మొదటి చిత్రం 'అహింస' (దర్శకుడు తేజ)తో పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. ఆ సినిమా విడుదలైపోయిందనే విషయం కూడా చాలా మందికి తెలియకపోవడం ఆయన కెరీర్ స్తబ్దతకు కారణమైంది. ఇలాంటి సమయంలో 'స్పిరిట్' లాంటి భారీ ప్రాజెక్ట్‌లో అవకాశం దక్కితే అది ఆయన కెరీర్‌లో గేమ్‌చేంజర్ అవుతుందనే అభిప్రాయం ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తోంది. సందీప్ వంగా సినిమాల్లో హీరో పాత్రల మాస్ ప్రెజెంటేషన్, ఎమోషనల్ డెప్త్, యాంటగనిస్ట్ పవర్ అన్నీ కలగలిపి ఉంటాయి. అందుకే 'స్పిరిట్'లో ప్రభాస్‌ను కొత్త షేడ్‌లో చూడబోతున్నామనే టాక్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. ఇక అభిరామ్ రోల్ నిజమైతే, ఆ పాత్ర కూడా సినిమాలో ప్రధాన హైలైట్‌గా నిలిచే అవకాశం ఉంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com